


# ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 3-2-2026 | పేజీలు: 16




# ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజా సమస్యలపై వెంటనే స్పం దించి, పరిష్కరించేలా కృషి చేయాలి
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యా దుల స్వీకరణ
- జిల్లా నలుమూలల నుండి వ చ్చిన 34 మంది ఫిర్యాదుదారు లు
- నేరుగా జిల్లా ఎస్పీకి సమస్య లు తెలియజేసిన ఫిర్యాదు దారులు
- ఫోన్ ద్వారా సంబంధిత అధికా రులను సమస్యల పరిష్కారా నికి ఆదేశాలు జారి

14 లో

# ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు అరెస్ట్

- ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్ పెక్టర్ కె. నాగరాజు
- ఫ్రాంఛసీలు ఇప్పిస్తానంటూ ప దుల సంఖ్యలో బాధితులని మోసం చేసిన నిందితుడు
- చీజీ లాజిస్టిక్స్ పేరుపై మోసం చేసిన నిందితుడు
- మొత్తం 15 మంది బాధితులు
- రూ.40 లక్షలకు పైగా మోసం
- నిందితుడి మొబైల్ ఫోన్స్ స్వా ధీనం




8 లో

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి )**

ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు హైదరాబాదులోని మలక్పేట్ కు చెందిన చార్జీ లా జిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డై రె క్టర్ చిత్తూరి శేఖర్ (37) ం/శీ పోతరాజు ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ టు టౌన్ సీఐకే నాగరాజు తెలిపారు. వివరా లు ఇలా ఉన్నాయి.టూ టౌన్ సీఐ కె. నాగరాజు ఆధ్వర్యంలో కేసును చేదించగా, వివరాలను తెలియజేస్తూఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జష్ట్రముఖఓఱ ాశీస్త్రఱర్ఱఎం ్రాజ్. క్ాస పేరుతో ఫ్రాంచైజీ ఇస్తానని న మ్మించి ఒకరిని మోసం చేసిన నిందితుడిని టూ టౌన్ ఇన్స్పె క్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి, రిమాండ్కు తర లించినట్లు తెలిపారు. ఆదిలా బాద్ టూ టౌన్ పీఎస్లో ఫి ర్యాదు చేసిన ఫిర్యాదుదారు డు గాజుల అనిల్, సంజయ్ నగర్ కాలనీ, ఆదిలాబాద్. ఇతడిని ఫ్రాంచైజీ పేరుతో న మ్మించి జష్ట్రముఖఓఱ ాశీస్త్రఱర్ఱఎం ్రాజ్. క్ాస లో సభ్యత్వం ఇప్పి స్తానని చెప్పి ముందుగా డబ్బు లు తీసుకుని, సరుకులు సరఫ రా చేయకుండా, మోసం చేసిన ట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.విచారణలో ఫ్రాంచైజీ అగ్రి మెం ట్లు చేసుకుని ముందస్తుగా డబ్బులు తీసుకుని స్వంత అవ సరాలకు వాడుకున్నట్లు ఒప్పు కున్నాడు. మోసానికి ఉపయో గించిన ఐఫోన్ను



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి)**

# ఘనంగా ముజ్గి మల్లన్న జాతర

**ముజ్గి మల్లన్న రథయాత్ర లో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

చూ**నిర్మల్, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కి మల్లన్న స్వామి ఆలయ కమిటీ వారు శాలువ వేసి సన్మానించారు. అనంతరం జిల్లా ఎస్పీ కొబ్బరికాయను కొట్టి పూజలు నిర్వహించి మల్లన్నరథ యాత్రను ప్రారంబించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్కడున్న శివ శక్తులతో, భక్తులతో మాట్లాడారు.శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు నేను హాజరవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పటిష్ట బందోబస్తు నిర్వహించినందుకు సీఐ కృష్ణ, ఎస్ ఐ లింబాద్రి ఇతర పోలీస్ అధికారులను అభినందించారు.



# 15 కోట్ల రైతులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

- కొండు బానే ష్, రైతు సంఘం.మంచిర్యాల జిల్లా కార్యదర్శి




**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** 15 కోట్ల రైతులను కేంద్ర బడ్జెట్ నిరాశపరిచిందని మంచిర్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొండు బానే ష్ అన్నారు . దేశ రైతాంగం నిరంతరంగా చేస్తున్న డిమాండ్ల పట్ల ఏమాత్రం స్పందన కేంద్ర బడ్జెట్ లో వ్యక్తం కాలేదు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి. గ్రామీణ అభివృద్ధికి కేవలం 13 శాతం నిధులను మాత్రమే కేటాయించటం జరిగిందన్నారు . గుప్త పెట్టుబడిదారుల కోసం పరిసరామిక రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి ఇవ్వలేదని, దేశ వ్యాపితంగా శ్రమిస్తున్న రైతులకు వారి అభివృద్ధికి ఏ నిధులు ఏమాత్రం సరిపోవు. ప్రధానమంత్రి సమ్మాన్ నీది ఎకరాకు 18 వేలు కేటాయించాలని. రుణమాఫీ చట్టం చేయాలని. పంటల మద్దతు ధరలను సి 2+50 శాతం ప్రకారం నిర్ణయించాలని. ఇంతలా బీమా పథకం అమలు చేయాలని. ఎరువుల సబ్సిడీ పెంచాలన్నారు .15 కోట్ల మంది రైతులు పంటలను సాగు చేయటానికి అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేయాలని నిరంతరంగా పోరాడుతుం దన్నాటు .తెలంగాణ రైతులు ఉత్పత్తి చేసిన వరి ధాన్యం మన దేశంలోనే కాదు చైనా దేశంలో వరి ఉత్పత్తి కంటే ఎక్కువ. కేంద్ర బడ్జెట్లో వరి. గోధుమ నూనె గింజలు పప్పు దినుసులు-వీటి మద్దతు ధరకు సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని, సాగునీటి ప్రాజెక్టులపై అసలు స్పందన లేదని, ఏఐ. విస్తారా. ఇతర నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు కార్పొరేట్ వ్యవసాయాన్ని కొనసాగించే వారికి మాత్రమే ఉపయోగకరంగా ఉన్నాయన్నారు .ఐసిఏఆర్. వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు వ్యవసాయ పరిశోధనలకు సంబంధించి కేటాయించిన 6.200 కోట్లు గత బడ్జెట్ కంటే తక్కువ అని దేశ రైతాంగం లేవనెత్తిన డిమాండ్ల పట్ల కేంద్ర బడ్జెట్లో ఊసు లేకపోవటం. రైతులను ముఖ్యంగా చిన్న సన్న కారు. మధ్యతరగతి రైతులను మరింతగా దెబ్బతీయటానికి ఉద్దేశింప బడిన బడ్జెట్ ఇది. మాటలలో బడ్జెట్ ప్రసంగంలో నిధులు కేటాయించకుండా చిన్నా కారు సన్నా కారు రైతుల ఆర్థిక స్తోమత పెంచటానికి చర్యలు తీసుకుంటామని చెప్పటం దారుణమైన మోసమని అన్నారు .అధిక విలువ వచ్చే పంటలకు కోకోనట్ కోకో గంధపు చెట్లు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారని, ఈ పంటలను పండించే రైతులు అతి తక్కువ శాతంలో ఉన్నారు.15 కోట్ల మంది రైతాంగానికి ఉపయోగపడే ఏ ఒక్క చర్య తీసుకోలేదు. బడ్జెట్ ప్రసంగంలో నిర్మల సీతారామన్ చెప్పినట్లు 7 శాతం అభివృద్ధితో దేశం ముందుకు వెళుతుంటే మానవ అభివృద్ధిలో మన దేశం 2 వందల దేశాలలో 138వ స్థానంలో ఎందుకు ఉంది? జాతీయ స్థూల ఉత్పత్తిలో రైతుల వాటా 17 శాతం రైతులు తమ వాటాగా దేశ సంపద కు శ్రమిస్తున్నారని తెలిపారు . అయినా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడానికి ఏమాత్రం రాజకీ య సంకల్పం లేదు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసుకుంటూ కేవలం రాజకీయ అధికారాన్ని కాపాడుకోవడానికి మాత్రమే పాలకుల విధానాలు ఉన్నాయని, రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించాలని ఆయన అన్నారు.

# మార్వాడీల ఫేక్ బీసీ సర్టిఫికెట్ల రాజకీయ కుట్రపై

- తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- బీసీ జేఏసీ, మంచిర్యాల జిల్లా కమిటీ



**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో మార్వాడీలు అక్రమంగా ఫేక్ బీసీ సర్టిఫికెట్లు పొందుతూ బీసీ రిజర్వుడ్ స్థానాల్లో కౌన్సిలర్గా పోటీ చేయడానికి బి-ఫాం తెచ్చుకునే ప్రయత్నం చేయడం ఒక పెద్ద రాజకీయ కుట్రగా మారిందని మంచిర్యాల జిల్లా కమిటీ బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు . ఓవర్ బ్రిడ్జి, మంచిర్యాల దగ్గర మంచిర్యాల జిల్లా కమిటీ బీసీ జేఏసీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కుట్రను చర్చలోకి తీసుకువచ్చి, ప్రజల ముందుకు తీసుకెళ్లి, మార్వాడీల అక్రమ ప్రయత్నాన్ని విఫలం చేసిన బీసీ జేఏసీ నాయకుడు సిద్ది రమేష్ యాదవ్ అన్నకు బీసీ సమాజం తరపున సామాజిక ఉద్యమాభి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ క్రమంలో మార్వాడి వ్యాపారవేత్త ఫోన్ల ద్వారా సిద్ది రమేష్ యాదవ్ను ఇబ్బందులకు గురిచేస్తూ, బెదిరింపులకు ఖండిస్తుందన్నారు . బీసీల గొంతుకగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న నాయకుడిపై బెదిరింపులు చేయడం అంటే ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, బీసీ హక్కుల కోసం పోరాడే నాయకులపై దాడులు, బెదిరింపులు బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామన్నారు . తెలంగాణ వ్యాప్తంగా,మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా, మాలి కులస్థుల గా చెప్పుకుంటూ, మార్వాడీలు అక్రమంగా పొందిన ఫేక్ బీసీ సర్టిఫికెట్లను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,అధికార యంత్రాంగం ఈ అంశంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కలుస్తామని బీసీ జేఏసీ నాయకులు తెలిపారు. సిద్ది రమేష్ యాదవ్పై బెదిరింపులకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పోలీసులు నమోదు చేయాలని, దీని పైన జిల్లా పోలీస్ అధికారిని కలుస్తామన్నారు. దీని పైన బీసీ ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్, బీసీ జేఏసీ మహిళా జిల్లా కన్వీనర్ పేరం అలేఖ్య, జిల్లా బీసీ జేఏసీ నాయకులు వేముల మల్లేష్, అడ్వకేట్ నాటేశ్వర్,ఆడెపు గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న వారికి అండగా

కిడ్నీ బాధితురాలికి దాతల చేయూత రూ.25 వేల ఆర్థిక సాయం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద మహిళకు దాతల సహకారంతో ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.కెరమెరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బొమ్మేన శిరీష గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఆమె తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటికేల వెంకటస్వామి సామాజిక బాధ్యతగా స్పందించారు. శిరీష పరిస్థితిని వివరిస్తూ దాతల సాయం కోరడంతో పలువురు ఉదారంగా ముందుకు వచ్చారు. అందరి సహకారంతో సేకరించిన రూ.25,00 నగదును వెంకటస్వామి బాధితురాలికి అందజేశారు.కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడంలో ఉండే తృప్తి వేరని, తన వంతుగా ఈ చిన్న ప్రయత్నం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సాయం అందించిన వెంకటస్వామిని, దాతలను కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పొర్ల శ్రీనివాస్ ఎర్రవార్ ఘోషం కూటికెల ఆనంద్ రావు అన్నిశెట్టి రమేష్ స్థానిక యువకులు, బాధితురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న సామాజిక తెలంగాణ ఉద్యమ కారున్ని గెలిపించాలి

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ వికాస్ నగర్ , ఒడ్డేర కాలనీ మున్సిపల్ కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న సామాజిక తెలంగాణ ఉద్యమ కారుడు, బీసీ సంఘాల నాయకుడు , సేవా నిరతుడు , మన పద్మశాలి ముద్దు బిడ్డ శ్రీమతి నీలి స్వప్న - సోము శ్రీనివాస్ ను గెలిపించాలని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, అధ్యక్షుడు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య కోరారు. లక్ష్మి నగర్ కాలనీ లో సోమవారం ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసే కార్యక్రమంలో భాగంగా మా ఇంటికి వచ్చిన సందర్భంగా మా కుటుంబ సభ్యులతో కలిసి సోము శ్రీనివాస్ కు నుదుట తిలకం దిద్ది నోరు తీపి చేసి శాలువాతో గజెల్లి వెంకటయ్య ఆత్మీయ సన్మానము చేశారు. మంచిర్యాల లోని 59 కార్పొరేటర్ల కంటే 51 వ డివిజన్లో అత్యధిక మెజారిటీ తో గెలిచేవిధంగా 51 వ డివిజన్ ప్రజందరూ ఆశీర్వదించే విధంగా శ్రీమతి నీలి స్వప్న - సోము శ్రీనివాస్ను దీవించాలని ఈ సందర్భంగా ఆ శ్రీభక్త మార్కండేయున్ని ప్రార్థించినట్లు తెలిపారు.



# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి




జిల్లా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కలిందర్ అలీ ఖాన్ , ప్రధాన కార్యదర్శి తోకల సరస్వతి

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పిలుపుమేరకు జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కలిందర్ అలీ ఖాన్ , ప్రధాన కార్యదర్శి తోకల సరస్వతిలు కోరారు. ఈ మేరకు మంచిర్యాల డి డబ్లుఓకు సమ్మెనోటీస్ ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్రానికి ముందు అనేకమంది కార్మికులు తమ హక్కుల సాధనకై ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను నేడు మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి పెట్టుబడిదారులకు అను కూలంగా ఉండే విధంగా ఈ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ రించుకోవాలని దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ అందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సురేఖ, ఉపాధ్యక్షురాలు అపర్ణ, నాయకులు కవిత, నాగమణి, పద్మావతి, కృపా, రాజవ్వ, సూరజ, అరుణ,రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యం కుదెలు!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో జరగబోయే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలు ప్రజా స్వామ్య పండుగలా కాకుండా,డబ్బుభోజనంమందుతో నడిచే ఓ వ్యవస్థగా మారుతున్నాయనే విమర్శలు సమాజంలో గట్టిగా వినిపిస్తున్నాయి.అభ్యర్థుల ప్రచారాల్లో పాల్గొనే ప్రజలకు రోజువారీ కూలీ తరహాలో ఉదయం టిఫిన్,టీ, మధ్యాహ్నం బిర్యానీ లేదా శాఖాహారం,సాయంత్రం మరో మారు బిర్యానీతో పాటు మందు ఏర్పాటు చేసి,రోజుకు రూ.250నుంచి రూ.300 వరకు చెల్లిస్తున్నట్టు రాజకీయ నిపుణులు చర్చించుకుంటున్నారు.ఇది ప్రజాస్వామ్య ప్రచా రమా లేక ఓతాత్కాలిక ఉపాధి పథకమా,అన్న ప్రశ్నలు సామాన్యుల మదిలో మెదులుతున్నాయి!ప్రజలే చెబుతున్నారు "గెలిచే వరకే మన విలువ.గెలిచాక మన వైపు చూసే తీరికే ఉండదు"అని. ఈ వేదన ఒక్కరిదీ కాదు.అనేకమంది పేద ,మధ్యతరగతి ప్రజల గొంతుల్లో వినిపిస్తున్న నిజంఇంకా ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటేకొంతమంది నాయకులు 'క్యాడర్' పేరుతో జనాన్ని కూడగట్టి,అభ్యర్థితో ఒక రేటు మాట్లాడుకుని,ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు మాత్రం వేరే (తక్కువ) రేటు చెల్లించడం.మధ్యలో లాభం ఎవరిది, శ్రమ ఎవరిది,అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు.నాయకులపై అభిమానంతో,ప్రేమతో పార్టీ మీద నమ్మకంతో స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనాల్సిన ప్రజలు, ఈరోజు బిర్యానీ ప్యాకెట్ కోసం,మందు సీసాల కోసం,రెండు వందల రూపాయల కోసం ప్రచార బాట పట్టాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది. దీనికి మూలకారణం స్పష్టమే. గ్రామాల్లో,పట్టణాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, రోజు గడవడమే భారంగా మారడం.పొట్ట నింపుకోవాలంటే రాజకీయ ప్రచారమే ఓ మార్గంగా మారడం. ఈ అవసరాన్ని అవకాశంగా మార్చుకుంటున్న నేతలు ఎక్కువవుతున్నారు.పేదవాడి అవసరం ఓ ఓటుగా మారుతుంది. ఆఅవసరమే ఓ వ్యాపారంగా మారుతుంది. అక్కడే ప్రజాస్వామ్యం కూని అవుతుంది.ఎన్నికలు అంటే



విధానాలపై చర్చ,అభివృద్ధి ప్రణాళికలపై వాదనలు,ప్రజల సమస్యలపై పరిష్కారాల ప్రకటనలు కావాలి.కానీ ఇక్కడ కనిపిస్తున్నది మాత్రం ఎవరు ఎక్కువ మందు పెట్టారు!ఎవరి బిర్యానీ బాగుంది!

**ఎవరు రోజుకు ఎక్కువ డబ్బు ఇస్తున్నారు!**

అనే లెక్కలు.ఇలాంటి రాజకీయ ప్రచారాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీలేదు.గెలిచిన తర్వాత మళ్లీ అదే రోడ్డు,అదే సమస్య,అదే నిర్లక్ష్యం.ప్రజలు ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు,ఒక బాధ్యత. కానీ ఆ బాధ్యతను డబ్బుతో కొనగలమనే భావన పెరిగితే, ప్రజాస్వామ్యం పేరు తప్ప ఆత్మ మిగలదు.ఈపరిస్థితి మారాలంటే ప్రజలు తాత్కాలిక లాభాలకే పరిమితం కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల గురించి ఆలోచించాలి. నాయకులు ప్రజలను ఓటు బ్యాంక్‌లా కాకుండా భాగస్వాముల్లా చూడాలి.మంచిర్యాల జిల్లాలోనే కాదు, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే ప్రజాస్వామ్యం మరింత క్షీణించే ప్రమాదం తప్పదు. డబ్బుతో గెలిచే ఎన్నికలు చట్టబద్ధంగా గెలుపైనా, నైతికంగా ఓటమి అనే విషయం గుర్తించాల్సిన సమయం ఇది.



## నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**తిర్యాని ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని కన్నెపల్లి గ్రామపంచాయతీ లోని రాంబాయిగూడ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఖూా)లో నూతన మరుగుదొడ్ల నిర్మాణాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ తుమరం మాన్కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా ఉండేందుకు, సకల వసతులతో కూడిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుగునాక కవితతో తొంగల సతీష్, చుంచు సుషన్, కుమార్, ముత్తె రావు, తోగారి కుమార్, మెస్రం రాము తదితరులు పాల్గొన్నారు

## నర నారాయణస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాన్సన్ నాయక్.



**జన్నారం,ఫిబ్రవరి2(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు శ్రీ నారా నారాయణస్వామి దేవస్థాన 41 వ వార్షికోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి స్వదేశ్ రావు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ పురోహితులు రాజా నరేంద్ర శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా చివరి రోజు గ్రామస్తులు అగ్నిమల్లన్న బోనమెత్తారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండాలలో భక్తులు నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్,ఉపాధ్యక్షుడు ముమ్మాటి సంతోష్,జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్,శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాణావత్ రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## బెజ్జూర్ లో సర్పంచులకు ఘనసన్మానం.

**బెజ్జూర్ ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో సోమవారంనాడు రైతు వేదికలో ఎంపీడీవో బివిఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ లకుశాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడీవోమాట్లాడుతూ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. గ్రామ సర్పంచులు కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్, ఏపీవో రాజన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.



# వాంకిడిలో గిరిజన గ్రామాలను వెంటాడుతున్న తాగునీటి కష్టాలు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** నిద్ర మిగిలిన కళ్లతో, అలసిన అడుగులతో వారి గమ్యం నీరు. వాంకిడి మండలంలోని ఈ గిరిజన గ్రామంలో ప్రతి రోజు ఇదే సమస్యలు ఎక్కడో ఓచోట నీరు కోసం మొదలయ్యే వారి ప్రయాణం వర్ణనాతీతం. నీరు జీవం కానీ వాంకిడి మండలంలోని గిరిజన గ్రామాలకు ఆ జీవమే కరువైంది. జీవిస్తున్న ఈ ప్రజలు నేడు తాగునీటి కోసం పడుతున్న బాధను చూసి మనసు కలచివేస్తుందంటే అతిశయోక్తి కాదు. గ్రామాలకు కనీస అవసరమైన నీరు కూడా అందని దుస్థితి నెలకొంది. ఎండాకాలం రాకముందే బోర్లు ఎండిపో తున్నాయి. తెల్లవారు జామునే మహిళలు, చిన్న పిల్లలతో కలిసి ఖాళీ బిందెలతో,ఎడ్ల బండ్లు కట్టుకుని బయలుదే రుతున్నారు. నీటి కోసం నడిచే ప్రతి అడుగులోనూ అలసట,ఆందోళన వారిని అభివృద్ధికి వెనక్కి లాగేస్తూ.. వెక్కిరిస్తుంది. వృద్ధులకు, గర్భిణీలకు ఈ కష్టం మరింత భారంగా అలుముకుంది. కలుషిత నీటిని తాగాల్సిన పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నా, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు. 'జీవితం అంటే ఇంతేనా?' అన్న ప్రశ్న గ్రామస్తుల కళ్లలో కదలాడుతుంది. పైపులైన్లు ఉన్నాయి.. కానీ నీరు లేదు. బోర్లు మంజూరయ్యాయని చెబుతారు. కానీ గ్రామంలో ఒక్క చుక్క కూడా కనిపించదు. అధికారులు సందర్శనలకు వచ్చి హామీలు ఇస్తున్నారు వెళ్లిపోతున్నారు. సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే నిలిచిపోయిందని వాపోతున్నారు. గిరిజన గ్రామాలు దేశ అభివృద్ధికి అడుగుజాడలే. వారి జీవన సమస్యలను విస్మరించడం భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమేనే భావించావచ్చు.. వాంకిడిలోని ఈ నీటి కష్టాలు ఇకనైనా పాలకుల మనసును కదిలించాలని కోరుకుందాం.నీరు అందని గ్రామాల్లో తక్షణమే నీరు సరఫరా చేయాలని,శాశ్వత పరిష్కారంగా నిర్మాణం చేపట్టాలని తెలిపారు.గిరిజన గ్రామాలు ఈ దేశానికి పునాదులు. వారి కన్నీళ్లను విస్మరించడం అంటే మన మనుష్యతనే కోల్పోవడమే..గమనార్హం. వాంకిడి మండలంలోని గణేష్‌పూర్, రాజుల్‌గూడ గ్రామాల్లో



వేసవికాలానికి ముందే తాగునీటి సమస్యలు ప్రజలని పీడిస్తున్నాయి. మిషన్ భగీరథ, సోలార్ మంచినీటి పథకాలు ఏడాదిగా పనిచేయడం లేదని ఆరోపించారు. చేతిపంపుల నుంచి కూడా నీరు రావడం లేదని గ్రామస్థులు తెలిపారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆరోపిస్తున్నారు.వాగు నుంచి నీరు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతున్నారు. వాంకిడి మండలంలోని పలు గిరిజన గ్రామాలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎండాకాలం ప్రారంభమవుతున్న తరుణంలోనే బోర్లు ఎండిపోవడం, చేతిపంపులు పనిచేయకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.కొన్ని గ్రామాల్లో రోజుకు ఒకసారి మాత్రమే నీరు లభిస్తుండగా, మరికొన్ని చోట్ల మహిళలు, పిల్లలు కిలోమీటర్లు నడిచి నీరు తెచ్చుకుంటున్నారు.పాత నీటి సరఫరా పైపులు లీకేజీలకు గురవడం, కొత్త బోర్లు మంజూరు కాకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది. గ్రామాల్లో నివసించే వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు తాగునీటి కొరతతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, శాశ్వత పరిష్కారంగా కొత్త బోర్లు, మినీ వాటర్ స్కీములు ఏర్పాటు చేయాలని పలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరి తాళ్లు

**నస్పూర్ ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** సింగరేణి బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జేఏసీ పిలుపు కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే కుట్రలో భాగమని, సింగరేణి సంస్థను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులంతా పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు.ఈమేరకు సోమవారం నస్పూర్ & శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వేలేఖర్ టి. శ్రీనివాస్ (ఐ ఫ్‌టియూ) భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి, నీరటి రాజన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం.పోషమల్లు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడారు. ఈసందర్భంగా టి.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం వందేళ్లకు పైగా సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేసిందని మండిపడ్డారు. 29 ప్రధాన కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి 20192020లో పార్లమెంటులో ఆమోదింపజేసి, కార్మికుల హక్కులపై బహిరంగ దాడికి దిగిందన్నారు.ఈనాలుగు లేబర్ కోడ్‌లు పూర్తిగా కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే రూపొందించబడ్డాయని, దేశంలోని సహజ వనరులు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించే మోదీ ప్రభుత్వ విధానాలకు ఇవి రక్షణ కవచాలుగా మారాయన్నారు. కార్మికులు రక్తం చిందించి సాధించుకున్న సంఘ స్వేచ్ఛ,సమ్మె హక్కులను




కాలరాస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. పర్మనెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, పరిమితకాల ఉద్యోగాలను ప్రవేశపెట్టి కార్మికులను ఎప్పుడైనా తొలగించే పరిస్థితిని సృష్టించారని ఆరోపించారు. ఉద్యోగ భద్రత పూర్తిగా నశించి, కార్మికుడు భవిష్యత్తుపై భయం తో బ్రతికే స్థితి ఏర్పడిందన్నారు. చట్టాల అమలుకు బాధ్యత వహించాల్సిన లేబర్ డిపార్ట్మెంట్‌ను నిర్వీర్యం చేసి, యాజమాన్యాలకు సేవ చేసే విభాగంగా మార్చారని దుయ్యబట్టారు.ఇంతకు ముందు వంద మంది కార్మికులు ఉన్న పరిశ్రమలకు వర్తించిన రిట్రెంచ్‌మెంట్, లే ఆఫ్, లాకౌట్ నిబంధనలను ఇప్పుడు 300 మందికి పెంచడం ద్వారా దేశంలోని సుమారు 80 శాతం చిన్న పరిశ్రమల కార్మికులను చట్టాల పరిధి నుంచి బయటకు నెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కార్మికుల హక్కులు చట్టాల ద్వారా కాకుండా యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరి తాళ్లు, మరణ శాసనాల వంటివని స్పష్టం చేశారు. సింగరేణిలో కొత్త బ్లాకుల ప్రైవేటీకరణ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను క్రమంగా ఖాళీ చేయాలనే కుట్ర సాగుతోందని, దీనిని కార్మిక ఐక్యతతోనే అడ్డుకోవచ్చని అన్నారు.



# అంబేద్కర్ తండ్రికి ఘన నివాళులు

**వాంకిడి,పీబ్రవరి 02(ప్రజాజ్యోతి) :** అంబేద్కర్ తండ్రి, సుబేదార్ రాంజీ సత్పాల్ 113వ వర్ధంతి ని సోమవారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు రాంజీ సత్పాల్ జీవిత చరిత్ర పై మాట్లాడారు.రాంజీ సత్పాల్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్,అప్పటికే ఆయన ఆంగ్ల భాషలో నిష్ణాతులు,బ్రిటిష్ ఆర్మీకి ఉపాధ్యాయులుగా కూడా పని చేయడం వల్ల అంబేద్కర్ ను ఉన్నత చదువులు చదివించడానికి ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజె వేయలేదని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.ఆయన చలువతోనే అంబేద్కర్ ప్రపంచ మేధావిగా అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, యాదవ సంఘం నాయకుడు,మాజీ ఎంపీటీసీ దేవినేని గొల్లా, అంబేద్కర్ సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, విఠల్, రమేష్ మనోజ్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగో లేబర్ కోడ్ ల రద్దు కి దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు నిచ్చారు .కార్మిక సంఘాల ఐక్యవేదక ఆధ్వర్యంలో సోమవారం శాంతిఖని గని నందు గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అలాగే 44 కార్మిక చట్టాలను మరియు నాలుగు లేబర్ కోడ్ లుగా మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ నాలుగు లేబర్ కోడ్‌లో కార్మికులకు ఉన్నటువంటి హక్కులను కాలరాయడంవై తప్ప కార్మిక వర్గానికి ఉపయోగకరంగా లేవన్నారు. కాబట్టి మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను ఇప్పటికే ఎన్డీఏ యేతర ప్రభుత్వాలు అమలు జరుపబోమని ప్రకటించారని, రాష్ట్రాలలో తిరస్కరించినారని, కాబట్టి కార్మిక వర్గానికి అసంఘటిత కార్మికులకు వివిధ రంగాల వారికి ఈ లేబర్ కోడులు కట్టు బానిసలుగా తయారు చేయడానికి ఉన్న హక్కులను కాలరాయడానికి మాత్రమే ఉపయోగపడతాయని అన్నారు . ఇలాంటి చట్ట వ్యతిరేకమైన లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, అలాగే ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి జేఏసీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టీ మనీ రామ్ సింగ్ రాష్ట్ర నాయకులు (టిఎన్టియుసి ) ఎండి చాంద్ పాషా రాష్ట్ర నాయకులు (ఇఫ్టూ ) అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్‌జికెఎస్) ఎన్. రాజన్న గౌరవ అధ్యక్షులు (టిఎస్ యుఎస్)ఎం . పోచ మల్లు రాష్ట్ర నాయకులు (ఏ ఐ ఎఫ్ టి యు) గోగర్ల శంకర్ జిల్లా నాయకులు (టి యు సి ఐ) బొల్లు మల్లయ్య, ఎన్నం శంకర్, దుగ్గుట లింగయ్య, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## పాటి, బొగంపల్లి రోడ్డు మంజూరు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి



**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిలా నెన్నెల మండల కేంద్రం లోని పాటి, బొగంపల్లి గ్రామాలకు రోడ్డు మంజూరు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను సోమవారం కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్.పి.టి సి సభ్యులు కొడిపే శంకర్, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, మాజీ సర్పంచ్ బాపు, మాజీ ఉప సర్పంచ్ మధునయ్య,వార్డ్ సభ్యులు మారయ్య యువకులు సురేష్, భీమేష్, గ్రామస్తులు తదితరులు కలిసి వినతి పత్రం ఇచ్చారు .కోణంపేట గ్రామం ఆమ్లెట్ పాటి 120 జెనాభా, మన్నెగూడెం ఆమ్లెట్ బొగంపల్లి 140 జెనాభా కలిగిన గిరిజన వాడలు, కోణంపేట ప్రాథమిక పాఠశాలనుంచి పాటి ఒక కిలోమీటర్ 2చిన్న ఒర్రెలు, అదనంగా బొగంపల్లి ఒక కిలోమీటర్లు గిరిజన కోలామ్స్ ప్రజలు నివసిస్తారు. ఈ వాడలకు వెళ్ళాలి అంటే నాలుగు చిన్న చిన్న వాగులు దాటి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బొగంపల్లి నుండి ప్రాణహిత కాలువ నిలగిరి తోట వరకు 1 కి.మీ. రోడ్డు మంజూరు అయ్యి బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయని, మరో రెండు బ్రిడ్జిలు నిర్మిస్తే ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు వేడుకుంటున్నారు. అయితే మరో కిలో మీటర్ రోడ్డు కు అనుమతులు లేవని అధికారులు తెలుపుతున్నారని, మిగిలిన కిలోమీటర్ ప్రధాన రోడ్డు బొగంపల్లి కి, పాటి వాడకు సీసీ రోడ్డు,సీఎం గిరివికాస క్రింద ఏర్పాటు చేసిన బోర్లకు విద్యుత్ సౌకర్యం, గిరిజనులకు పోడు పట్టాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం సమర్పించామన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలపై తక్షణమే ఎంక్వయిరీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అదేశించారని వారు తెలిపారు.

## ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ అవగాహన కార్యక్రమం




**మంచిర్యాలరూరల్/నస్పూర్ ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, మంచిర్యాలలో నేడు నూతనంగా నియమితులైన 71 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పీహెచ్ సితో పాటుగా సామాజిక ఆరోగ్య కేంద్రాలు సిహెచ్సి లో ల్యాబ్ టెక్నీషియన్లు నిర్వర్తించవలసిన విధులపై సమగ్ర అవగాహన కల్పించారు.ల్యాబ్ టెక్నీషియన్లు సమయపాలన పాటించడమే కాకుండా,తెలంగాణడయాగ్నస్టిక్స్‌కు పంపించే రక్త నమూనాలను సరైన సమయంలో, సరైన మోతాదులో సేకరించి పంపాలని సూచించారు.రోగుల వివరాలు,అడ్రస్, మొబైల్ నంబర్ వంటి సమాచారం తప్పనిసరిగా రిజిస్టర్లలో మరియు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు.ప్రతి శాంపిల్‌కు బార్కోడింగ్‌ను సక్రమంగా నమోదు చేసి టీ-హబ్‌కు పంపితే, అదే రోజు సాయంత్రం వరకు పరీక్షా ఫలితాలు రోగికి మరియు వైద్యుడికి వాట్సాప్ ద్వారా అందుతాయని వివరించారు.వైద్యులు సూచించిన పరీక్షలు మాత్రమే చేయడం ద్వారా రోగికి అవసరమైన సరైన చికిత్స అందించవచ్చని స్పష్టం చేశారు.ల్యాబ్ టెక్నీషియన్లు తమ నియామక ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండి, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించడంతో పాటు బయో-మెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం డిస్పోజ్ చేయాలని సూచించారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా,ఫైలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు అవసరమైన రాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు, గర్భిణీ మహిళల పరీక్షల కిట్లు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని,తమ ల్యాబ్ రూమ్‌లో నిర్వహించే పరీక్షల వివరాలను గోడపై ప్రదర్శించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీలకు పరీక్షలు,సికిల్ సెల్ రక్త నమూనాలు పాటుగా క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చేయవలసిన పరీక్షలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి అధికారి డా.ఎస్.అనిత,జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుధాకర్ నాయక్,టీ-హబ్ మేనేజర్ వెంకటేష్,సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు,నామ్దేవ్,సబినిటీ అధికారులు శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి అల్లాడి శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ పద్మమర్త, డెమో బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## టికెట్లపై ఆశావహుల్లో టెన్షన్!

**నేటితో తేలనున్న మున్సిపల్ పోటీ?**

**బెల్లంపల్లి ఫిబ్రవరి 02 ప్రజాజ్యోతి** బెల్లంపల్లి మున్సిపల్ రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారాయి. ప్రధాన రాజకీయ పార్టీల్లో టికెట్ల కేటాయింపుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆశావహ అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. ఎవరు బరిలో నిలుస్తారు? ఎవరి పేరుపై అధిష్ఠానం ముద్ర వేస్తుంది? అన్న అంశాలపై చర్చ జోరుగా సాగుతోంది. పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలు ఆలస్యం కావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. అభ్యర్థుల ప్రకటనతో మున్సిపల్ పోటీలో దిశ దశ స్పష్టమయ్యే సూచనలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






## ముమ్మర ప్రచారంలో తూముల నరేష్

**మంచిర్యాల ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ 14వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూముల నరేష్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుంటూ,కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈసందర్భంగా తూముల నరేష్ మాట్లాడుతూ,డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కూడా ప్రచారంలో నరేష్ మద్దతుగా పాల్గొని 14వ డివిజన్ ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తూముల నరేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే డివిజన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే 14వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్నట్లు కనిపిస్తోంది.

## రాజ్యాంగ ఉల్లంఘనలతో హెచ్‌సీఏ ఆటలు - తెలంగాణ క్రీడాకారులకు అన్యాయం.

**మందమర్రి, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** మందమర్రి / హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ తెలంగాణ జిల్లాల క్రికెట్ క్రీడాకారులకు అన్యాయం చేస్తోందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పైడిమల నర్సింగ్ విమర్శించారు.తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి గుర్తింపు ఇవ్వాలని బాంబే హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో హెచ్‌సీఏ, బీసీసీఐ విఫలమవుతున్నాయని తెలిపారు. హెచ్‌సీఏ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి 170 కోట్ల రూపాయల స్కామ్‌లో అరెస్టు కావడం, కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉండగానే తెలంగాణ ట్వంటీ 20 లీగ్ నిర్వహణ ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్‌సీఏ పాలక మండలిని రద్దు చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దరం గురువారెడ్డి బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 16 సంవత్సరాల లోపు క్రికెట్ క్రీడాకారుల ఎంపిక పేరుతో జట్టు ప్రకటించి, ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఎంపికలు పూర్తయ్యాయని పేర్కొంటూ, క్రీడాకారులను మోసం చేసిన హెచ్‌సీఏ బాధ్యులపై క్రిమినల్ మోసం కేసు నమోదు చేయాలని మంచిర్యాల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె! సమ్మె నోటీసు సమర్పణ**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టరేట్ లో గిరిజన శాఖ అభివృద్ధి జిల్లా అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మహేష్‌కి తెలంగాణ గిరిజన ఆశ్రమపాటశాలలు, హాస్టల్స్ డైలీవేజి,ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూని యన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెలిశాల క్రిష్ణమాచారి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లా డుతూ.. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-20205ను ఉపసంహ రించు కోవాలని, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న ఏంజిఎన్ ఆర్ఈజిఏ చట్టాన్ని కొనసాగించాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరగనున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనుటకు గాను సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. "జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి," ఎండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి,గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి పతనాలు చెల్లించాలి, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు డైలీజ్ వర్కర్లుగా నియమించాలి, విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం మరియు ఐడి కార్డులు ఇవ్వాలి, 12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవులకు కూడా) చెల్లించాలి. 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 5 లక్షలు ఇవ్వాలి, మట్టిఖర్చులకు రూ.50 వేలు ఇవ్వాలి,వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలి, 42వ రోజు సమ్మె సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, కార్మిక సంఘ నాయకులతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీ టైం స్కేల్ పతనాలు, చెల్లిస్తామని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తాం కానీ 3 నెలల సమయం పడుతుంది మీరు సమ్మెను తాత్కాలికంగా విరమించాలని కోరగా సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశాము కాని నేటి వరకు అమలుకు నోచుకోలేదు. మంత్రి వెంటనే జోక్యం చేసుకొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య, కోశాధికారి మరప రాంబాయి, నాయకులు శివరాం పెద్దిబాపు హంస,కవిత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# యువత సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

**గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. స్పెషల్ క్యాంపు6వ రోజు భాగంలో కార్యక్రమం వాంకిడి మండలంలోని బంబారా గ్రామ రైతు వేదిక యందు కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రక్తదానం శిబిరం నిర్వహించి,జీవన దారా స్వచ్ఛంద సంస్థ వారు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రక్తం దానం ఆరోగ్యంపై అవగాహన, కల్పించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచారు. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రారంభించి, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కనకయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్, గ్రామ సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ సంతోష్, కార్యదర్శి దర్మయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,కళాశాల సిబ్బంది స్వామి, ప్రశాంత్, విలాస్, రాంచందర్ శ్రీనివాస్, రమేష్ మరియు మల్లేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు అచ్చులాపూర్ విద్యార్థిని ఎంపిక ...

**తాండూర్ ఫిబ్రవరి 02 ప్రజాజ్యోతి:** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ బాలికల జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన అచ్చలాపూర్ విద్యార్థిని వీ. అమూల్య ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి తెలిపారు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలికల వాలీబాల్ జట్టు ఎంపిక పోటీలు బాలుర ఉన్నత పాఠశాల మంచిర్యాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరిగిఁది. ఈ యొక్క ఎంపిక పోటీలలో అమూల్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెల5 నుండి 8.వరకు నిజామాబాద్ జిల్లా లోని కుమ్మరపల్లి మండలంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలలో పాల్గొననుంది. ఈ పోటీలకు ఎంపికైనటువంటి అమూల్యని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమాదేవి, పాఠశాల ఏపిపిసి చైర్మన్ చిలకమ్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.

## మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లలో బహిరంగ వేలం పాట

**జైపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్ల లో భాగంగా గ్రామపంచాయతీ సమీపంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లలో భాగంగా కొబ్బరికాయలు, మరమరాలు (బోల్ పేలాలు), పార్కింగ్ కాంట్రాక్టుల కోసం బహిరంగ వేలంపాటలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించగా గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నగేష్ హాజరు కాగా.. వారితోపాటు వేలం పాటలకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీగా పాల్గొన్నారు.మొదట నిర్వహించిన కొబ్బరి కాయల వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరను మించి జక్కం భాస్కర్ రూ.4 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. మరమరాలు (బోల్ పేలాలు) వేలంపాటలో ప్యాగ చందు రూ.45,000 లతో అత్యధిక బిడ్ పాడగా, ఈ మొత్తం ప్రభుత్వ కనీస మద్దతు ధరకు తక్కువగా ఉండటంతో ఖరారు చేయలేదు.పార్కింగ్ వేలంపాటలో మంతెన సతీష్ రూ.3,10,000 లతో దక్కింది, కనీస మద్దతు ధర అందుకోకపోవడంతో ఈ వేలంపాటను కూడా వాయిదా వేశారు. పార్కింగ్, మరమరాల వేలంపాటలను ఫిబ్రవరి 4 (బుధవారం) మళ్లీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ, సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ, శ్రీపతి బాపూరావు, ఎస్ఐ, రాజశేఖర్, ఉప సర్పంచ్, అలయ ఈఓ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి....

**జిల్లా కలెక్టర్ కి వినతి**

**ఐద్వా డివైఎఫ్ఐ టీఏజీఎస్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి**

**వాంకిడి,ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** దహేగాం మండలం రాళ్లగూడ గ్రామంలో గత నెల 28వ తేదీన జరిగిన అత్యాచారం నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఈరోజు కొమురం భీం జిల్లా కలెక్టర్ గారికి ఐద్వా డివైఎఫ్ఐ టిఏజిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కుటుంబాన్ని ప్రభుత్వ తరపునాన్ని విధాలుగా ఆదుకోవాలని మరణించిన కళావతి కుటుంబానికి 5 ఎకరాల సాగు భూమి కుటుంబంలో కొరికి ప్రభుత్వ ఉద్యోగం 25 లక్షల ఎక్స్గ్రేషియా పిల్లల చదువు ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ జిల్లా లో మహిళలకు రక్షణ కల్పిస్తామని జిల్లా ఎస్పీ గారితో మాట్లాడి రాళ్లపేట గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని గ్రామాన్ని సందర్శించి మహిళా చట్టాలపై అవగాహనాలు సదస్సులు ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ. టి ఎ జి ఎస్ అధ్యక్షులు మాల శ్రీ గే దం టికానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాం

**గిరిజన శాఖ అభివృద్ధి జిల్లా అధికారి కార్యాలయంలో సమ్మె నోటీసు**



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** జిల్లా కలెక్టరేట్‌లోని గిరిజన శాఖ అభివృద్ధి జిల్లా అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మహేష్‌కు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజి & ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని తెలియజేస్తూ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చేలా 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం2020ను ఉపసంహరించుకోవాలని, పేదలకు ఉపాధి హామీ కల్పిస్తున్న ఎంజీఎన్‌రేగా చట్టాన్ని కొనసాగించాలని కోరారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి ప్రయోజనాలు కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలని కోరారు. కార్మికులతో పాటు విద్యార్థులకు కూడా రెండు జతల యూనిఫాంలు, ఐడీ కార్డులు ఇవ్వాలని, దసరా, సంక్రాంతి, వేసవి సెలవులతో సహా 12 నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.5 లక్షలు, అంత్యక్రియ ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని తెలిపారు. వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కోరారు. 42 రోజుల సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కార్మిక సంఘ నాయకులతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంటనే జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య, కోశాధికారి మరప రాంబాయి, నాయకులు శివరాం, పెద్దిబాపు, హంస, కవిత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క బొట్టు రక్తం.....
# ఎన్నో ప్రాణాలకు ఆశ బంబరలో మహాసేవ



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 2 :** సమాజానికి సేవ చేయడమే నిజమైన విద్య అనే భావనకు ప్రతిరూపంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సేవా పథకం శిబిరం ఆరోగ్య సేవల ద్వారా ప్రజల హృదయాలను తాకింది. ఈ శిబిరంలో భాగంగా 6వ రోజు వాంకిడి మండలంలోని బంబర గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరం గ్రామమంతటా మానవత్వపు వెలుగులు నింపింది. ఈ రక్తదాన శిబిరంలో కాలేజీ విద్యార్థులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎవరికీ ఎవరు తెలియని ప్రాణాలను రక్షించాలన్న ఒకే ఒక సంకల్పంతో యువకులు ముందుకు రావడం అందరి మనసులను కదిలించింది. ఒకరి రక్తబిందువు మరొకరి జీవితానికి ఆశగా మారుతుందన్న భావన ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు ఎలా నిలుపవచ్చో, రక్త కొరత ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు. దీంతో గ్రామంలో ఆరోగ్య అవగాహన పెరిగి, భవిష్యత్తులో కూడా రక్తదానం చేయాలన్న సంకల్పం పలువురిలో బలపడింది. ఈ కార్యక్రమం ద్వారా జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, మానవత్వం వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. పుస్తకాల్లో చదివిన పాఠాలను జీవితంలో అమలు చేసి చూపించిన విద్యార్థుల నిబద్ధత గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోత్సాహం అందించిన కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ యం. కనకయ్య గారు, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు దేవేందర్ గారు, అధ్యాపక బృందం ప్రత్యేకంగా కృషి చేశారు. అలాగే బంబర గ్రామ సర్పంచ్ కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడే సంతోష్, పంచాయతీ సెక్రేటరీ దుర్గం ధర్మయ్య వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రక్తదానం కేవలం ఒక కార్యక్రమం కాదు, అది సమాజానికి చేసే మహాసేవ అని పేర్కొన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మొత్తానికి బంబర గ్రామంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం "రక్తదానం మహాదానం, ప్రాణదానం మహాసేవ" అనే సందేశాన్ని ప్రజల్లో గట్టిగా నాటింది. ఒక రోజు జరిగిన ఈ కార్యక్రమం, ఎన్నో ప్రాణాలకు భరోసాగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మిగిల్చింది.



# అంగరంగ వైభవంగా నర నారాయణ స్వామి రథోత్సవం.

**స్వామి నామస్మరణ తో మారుమ్రోగిన కలమడుగు**

**జన్నారం,ఫిబ్రవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని గ్రామంలో నర నారాయణ స్వామి రథోత్సవము అంగరంగ వైభవంగా కొనసాగింది.నర నారాయణ స్వామి నామస్మరణతో కలమడుగు గ్రామం మారుమ్రోగింది. నర నారాయణ స్వామి దేవాలయ 41 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పూజలు, అభిషేకాలు,అర్చనలు, హోమాలు నిర్వహించారు. చివరి రోజైన సోమవారం అగ్గిమల్లన్న బోనాలు, అగ్నిగుండాలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు కాకేరి రాజ నరేంద్ర శర్మ, సాయి శర్మ, రుక్షేష్ శర్మ ల వేద మంత్రాల మధ్య పూజలు నిర్వహించి స్వామి వారి రథోత్సవం నిర్వహించారు.మహిళల మంగళ హారతులు, కోలాటాలు,నృత్యాలు,భక్తుల భజనల మధ్య స్వామి వారి రథము ముందుకు సాగింది.ఈ రథోత్సవానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సమీప గోదావరిలో నర నారాయణుడికి చక్రస్నానాలు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. దేవాలయ 41వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి స్వదేశీ రావు, స్థానిక సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పుస్తకాలు మనకు నేస్తాలు

**జైపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** పుస్తకాలు మనకు నిజమైన నేస్తాలని, విజ్ఞాన వికాసానికి అవి కీలకమని మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందారంలో ఏర్పాటు చేసిన బాలచెలిమి గ్రంథాలయాన్ని సోమవారం ఆయన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనానికి అలవాటు పడితే జ్ఞానంతో పాటు వివేకం పెరుగుతుందని చెప్పారు. తన విద్యార్థి జీవితంలో సాహిత్య పుస్తకాలు చదవడం వల్ల భాషపై పట్టును సాధించగలిగానని, అదే తన ప్రగతికి దోహదపడిందని తెలిపారు. ఆధునిక సాంకేతిక సమాజాన్ని అర్థం చేసుకోవడంలో పుస్తకాలు దోహదపడతాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆశయాలను సాధించవచ్చన్నారు. పాఠశాలకు పుస్తకాలను అందించిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. విజయలక్ష్మి, గోపగాని రవీందర్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ సీపీఐ పొత్తుతో గెలుపు ఖాయం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆర్కేపీ సిహెచ్పి శివాలయంలో అభిషేక పూజలు నిర్వహించి బీఆర్ఎస్ సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో బీజోన్ సెంటర్ పరిధిలోని 3, 17, 18, 19 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బెదిరింపు రాజకీయాలతో అధికార పార్టీకి నష్టమే తప్ప లాభం లేదని చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలని, అభ్యర్థులు, కార్యకర్తలకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడటం సరికాదని అన్నారు.దబీఆర్ఎస్ సీపీఐ పొత్తుతో క్యాతనపల్లి చైర్పర్సన్ స్థానాన్ని కచ్చితంగా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రేపటిలోగా తమ అభ్యర్థులకు బీ ఫామ్‌లు జారీ చేస్తామని తెలిపారు. అలాగే, బీఆర్ఎస్ సీపీఐ పోటీ చేస్తున్న స్థానాల్లో రెబెల్ అభ్యర్థుల పోటీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



సీనియర్ నాయకులు రాజా రమేష్, క్యాతనపల్లి మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ పల్లె భూమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జిలకర మహేష్, రేవెల్లి ఓదేలు, అలుగుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సారూ అధికారుల సమాచారం తెలుపరా!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు సమాచార హక్కు చట్టం2005ను బేఖాతరు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.కార్పొరేషన్ కమిషనర్ జనవరి 23న బదిలీ అయినప్పటికీ,ఇప్పటివరకు కార్యాలయంలో అధికారికంగా నూతన కమిషనర్ వివరాలను నమోదు చేయకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వివరాలు ప్రజలకు స్పష్టంగా, బహిరంగంగా తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత పౌర సమాచార అధికారిపై ఉంటుంది.అయితే మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించారు. బదిలీ అయిన కమిషనర్ పేరే ఇప్పటికీ కార్యాలయ నోటీసు బోర్డులు, రికార్డుల్లో దర్శనమిస్తోంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ జి.అన్వేష్ పేరును అధికారికంగా నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఈకారణంగా ప్రజలు,జర్నలిస్టులు, దరఖాస్తుదారులు గందరగోళానికి గురవుతున్నారు.ప్రజలు ఏ అధికారి వద్ద ఫిర్యాదులు చేయాలి!ఎవరు బాధ్యత వహిస్తారు!అన్న




ప్రశ్నలకు సమాధానాలు లేకుండా పోతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, పారదర్శక పాలనకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు తమ విధులను మరిచిపోవడం హేయమైన చర్యగా ప్రజలు విమర్శిస్తున్నారు.సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,సమాచార హక్కు చట్టం అమలును కఠినంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## శివాలయానికి రూ.50 వేల విరాళం

**జైపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ బేధ దుర్గాప్రసాద్ లాస్య గ్రామ శివాలయ అభివృద్ధి కోసం రూ.50,000 (యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.శివుని కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు వార్డు మెంబర్ తెలిపారు.గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తామని అన్నారు,శివాలయ అభివృద్ధికి విరాళం ఎంతో ఉపయోగ పడుతుందని గ్రామ పెద్దలు కొనియాడారు. మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎండి. ఫయాజ్, ఉపసర్పంచ్ శివ, నామాల సాయికిరణ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్.

**జన్నారం,ఫిబ్రవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్ మహ్మదాబాద్ బీట్ లో అక్రమంగా చెట్లు నరికివేతకు సంబంధించిన మహ్మదాబాద్ గ్రామానికి చెందిన కునారపు నరేష్ ,రోటి గూడ గ్రామానికి చెందిన సంధ శ్రీను అనే ఇద్దరిని సోమవారం రోజున తహశీల్దార్ రామ్మోహన్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎఫ్ఆర్వో సుష్మా రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ లో అక్రమంగా కలప రవాణా చేసిన, నిలువచేసిన చట్టరీత్య చర్యలు తీసుకోబడును హెచ్చరించారు.





# విద్యుత్ సమస్యకు ముగింపు

**దుబ్బపల్లి 7వ వార్డుకు 10 స్తంభాలు, లైన్ మంజూరు**

**జైపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలో వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ దుబ్బపల్లిలో 7వ వార్డుకు ఉన్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ కింద నిధులు మంజూరు కాగా విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు, వార్డులో కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామ ప్రజలు సర్పంచ్ జాడి లక్ష్మి, ఉప సర్పంచ్ మల్హారి రాజ్ కుమార్ తో పాటు వార్డు మెంబర్ల దృష్టికి తీసుకు రాగ వెంటనే వారు సమస్యను మంత్రికి తెలియజేయడంతో ప్రజల అవసరాన్ని గుర్తించిన ఆయన ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ కింద దుబ్బపల్లి గ్రామం 7వ వార్డుకు 10 కరెంటు స్తంభాలు విద్యుత్ లైన్ ఏర్పాటుకు పూర్తిస్థాయి సాంక్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు.ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను తక్షణమే పరిష్కరించిన మంత్రి వివేక్ వెంకటస్వామికి గ్రామపంచాయతీ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తున్న సర్పంచ్ జాడి లక్ష్మి, ఉప సర్పంచ్ మల్హారి రాజ్ కుమార్ వార్డు మెంబర్ల సేవలను గ్రామస్తులు అభినందించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## తమ భూమిని అమ్మనివ్వకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో.

**జన్నారం,ఫిబ్రవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుందయ్య నగర్ కాలనీ కి చెందిన శనిగారపు మహేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.శ్వాస సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేశారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం కాలనీ ఉన్న తమ సొంత భూమిని అమ్మివేయమని కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలుపగా ,వారు కాలనీ ఉన్న శనిగారపు మహేష్ భూమిని అమ్మకానికి పెట్టగా, అదే కాలనీకి చెందిన కొందరు అమ్మనివ్వకుండా అడ్డు పడుతున్నారని,అట్టివారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున శనిగారపు మహేష్ కుటుంబ సభ్యులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్.ఐ గొల్లపెల్లి అనూష అక్కడికి వెళ్లి వారికి నచ్చచెప్పడంతో వారు రాస్తారోకో విరమించారు.



# సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** జిల్లాలో సంపూర్ణత అభియాన్ 2.0 కింద నిర్దేశించిన లక్ష్యాలను సమన్వయంతో సాధించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంపూర్ణత అభియాన్ 2.0లో భాగంగా ఆకాంక్షిత బ్లాక్, ఆకాంక్షిత జిల్లా కార్యక్రమాల లక్ష్యాల సాధనపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, పంచాయతీ శాఖల అధికారులు, కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్, ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా జనవరి 28వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 6 నెలల నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అదనపు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల ఎత్తు, బరువు, శారీరక కొలతలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, పోషకాహార లోపం నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్ లక్ష్యాలు చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

# రానే వచ్చేస్తున్నావయ్యా...వాంకిడి శివయ్య

**మహాశివరాత్రికి వాంకిడి శివాలయం సన్నద్ధం**

**శివరాత్రి వేడుకలకు వాంకిడి శివాలయం సిద్ధం**

**భక్తితో ఉప్పొంగనున్న వాంకిడి శివాలయం**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా వాంకిడి శివాలయం భక్తిశ్రద్ధలతో అలంకరించ బడుతుంది. రుద్రాభిషేకాలు, భజనలు, రాత్రంతా జాగరణ కార్యక్రమాలతో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నారు.భోళా శంకరుడి కృప కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. మహాశివరాత్రి వేళ శివనామ స్మరణలతో ప్రతిధ్వనించనున్న వాంకిడి శివాలయం భోళా శంకరుడి కృప కోసం వాంకిడి భక్తుల నిరీక్షణగా ఎదురు చూస్తున్నారు. శివరాత్రికి ముందుగా ముస్తాబు అవుతున్న వాంకిడి శివాలయం మండల ప్రజలను మైమరిపిస్తోంది, ఆకట్టుకుంటుంది. వాంకిడి మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల రాకకు అంగరంగ వైభవంగా సిద్ధమవుతోందని భక్తులు ఆసక్తికరంగా భక్తితో భావిస్తున్నారు. ఆలయాన్ని పూల అలంకరణలు, దీపాలతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, భజన కార్యక్రమాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. శివరాత్రి రోజున భక్తులు శివయ్య దర్శనానికి తండోపతండాలుగా అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలుస్తోంది. ఏడాదంతా ప్రశాంతంగా నిలిచే వాంకిడి శివాలయం.. మహాశివరాత్రి వేళకు వచ్చేసరికి భక్తి, నమ్మకం, ఆధ్యాత్మికతతో ఉప్పొంగి పోతోందని భక్తకోటి జనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పగలు నిశ్శబ్దంగా కనిపించే ఆలయ ప్రాంగణం, రాత్రి శివనామ స్మరణలతో ప్రతిధ్వనించ బోతోంది. పూలతో అలంకరించిన శివలింగం, వెలుగుల మధ్య మెరిసే ఆలయ గోపురం..ప్రతి దీపం ఒక భక్తుని కోరికగా వెలుగుతోంది. రుద్రాభిషేకాలు, భజనలు, జాగరణతో భోళా శంకరుడి కృప కోసం భక్తుల మనసులు తపిస్తున్నాయి. శివరాత్రి అంటే ఒక పండుగ కాదుఅది శివునితో మనసును కలిపే ఒక రాత్రి. ఆ రాత్రికి వాంకిడి శివాలయం సంపూర్ణంగా సిద్ధమవుతూ, భక్తుల విశ్వాసానికి మరోసారి సాక్ష్యంగా నిలవబోతోంది.రానే వచ్చేస్తున్నా వయ్యా... వాంకిడి శివయ్య!.అని భక్తులు కొలుస్తూ, వేడుకుం టున్నారు. మహాశివరాత్రి నాడు ఆలయ ప్రాంగణంలో శివయ్య జాతర మహోత్సవానికి భక్తకోటి ప్రజానీకం ప్రయాణికులు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. శివయ్య ఎప్పుడస్తవయ్యా అంటూ.. ఆయనను భక్తులు పిలవగానే మదిలో తలుచు కుంటూ.. కొలుస్తున్నా రంటే..భక్తితో నిండైనా హృదయాల్లో శివయ్య కొలువైన నీలమైన ఉన్నాడని భక్తి భావన కలుగుతుంది.

# క్యాతనపల్లిలో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో సీపీఎం పార్టీ నుంచి 11వ వార్డు సాంబార్ వెంకటస్వామి, 14వ వార్డు లింగాల సత్యనారాయణ పోటీ చేస్తున్నారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య తెలిపారు. కార్మికుల హక్కులు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు. సింగరేణి నిర్వీర్యం, ఉపాధి హామీ పథకానికి నిధుల కోతకు వ్యతిరేకంగా సీపీఎం పోరాడుతుందని తెలిపారు. క్యాతనపల్లిలో మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, దోమలు,కోతుల బెడద నివారణ, అవినీతి లేని పాలన కోసం సీపీఎం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం,ఫిబ్రవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పాలగాని చిన్న భూమయ్య కొన్ని రోజుల క్రితం పుట్టుకతో దివ్యాంగుడైన తన కుమారుని గొంతు కోసి చంపి ఆయన కూడా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతి చెందిన గల్ఫ్ కార్మికుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో, మృతుడి ఇద్దరి ఆడపిల్లల పై చదువుల నిమిత్తం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ సభ్యుల సహకారంతో 22,300 రూపాయలు సోమవారం ఆ కుటుంబానికి గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగాల వెంకటేష్,కార్యదర్శి పుణ్ణం శ్రీనివాస్,వేముల సత్తయ్య,సంకరి రాజన్న లు అందచేసి ఉదారత ను చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందచేసిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సభ్యులను టి జి డబ్ల్యూ డబ్ల్యూ సి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య, మాదాసు రవి, రాష్ట్ర కన్వీనర్ సందర్ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు భూఖ్య లక్ష్మణ్, మండల కోశాధికారి రమేష్ గల్ఫ్ కార్మికులు అభినందించారు.

# ఎన్నికల ఏర్పాట్లపై ఏసీపీ పర్యవేక్షణ




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఈ నెల 11వ తేదీన జరగనున్న నేపథ్యంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఏసీపీ రవికుమార్ తెలిపారు. పోలింగ్ రోజున ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ , స్థానిక ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కొరకై డోర్ టు డోర్ ప్రచారం

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 34వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కొరకై డోర్ టు డోర్ ప్రచారం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , సెంట్రల్ చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుస్స రమేష్,కురుమ వికాస్, రామారావు, గోపాల్, లక్ష్మణ్ మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో మంచిర్యాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, మంచిర్యాల లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 80 ప్రభుత్వ పాఠశాలల నుంఛి సుమారు 170 కి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో తెలుగు మీడియం నుండి జిల్లా ప్రథమ స్థానం ఎం.అక్షిత, జెడ్పిఎచ్ఎస్ నీల్వాయి, ద్వితీయ స్థానం ఎస్.వైష్ణవి జెడ్పిఎచ్ఎస్ చింతగూడ, తృతీయ స్థానం ఎ.శ్రీవాణి కెజిబివి బెల్లంపల్లి ,గెలుచు కోవడం జరిగింది. ఇంగ్లీషు మీడియం నుంఛి ఎ. శ్రీ సాయి హర్ష, మోడల్ స్కూల్ మంచిర్యాల, ద్వితీయ స్థానం ఎం.జశ్వంత్. జెడ్పిఎచ్ఎస్ కలమడుగు,,తృతీయ స్థానం ఆర్, జస్విత్ జెడ్పిఎచ్ఎస్ దండేపల్లి, జె. ఆంజనేయ ప్రసాద్, జెడ్పిఎచ్ఎస్ కలమడుగు, నుంఛి సాధించారు. విజేతలకు డిఈఓ.యాదయ్య చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది. విజేతలు ఫిబ్రవరి, 7 న జరిగే రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో పాల్గొన నున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య,



సెక్టరిఅల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, భరత్ కుమార్,, సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మహేష్, టి. మధుకర్, కోశాధికారి ఎ.రమేశ్ కుమార్, స్థానిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేష్, పి జిఎచ్ఎం. జే.దామోదర్,ఫోరం బాధ్యులు ఎ. గురువయ్య, డి.హరినాథ్, బి.లక్ష్మి నారాయణ,పి. రజిని,టి. సత్యమ్మ, ఎ. రాజన్న,ఎ . నరసింహులు, ఎం . రాజన్న,బి . రాజన్న, వి.రవీంద్రాచారి, పి.మురళీ మోహన్, ఎస్.రాజేందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.నరేందర్ రావు, జి.చక్రధర్ రావు, జిల్లా వ్యాప్త సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,తడిఅతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. వినోద పై వచ్చిన సమాచారంపై కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా కళాశాలను సందర్శించిన సమయంలో ప్రిన్సిపాల్ విధులకు గైర్హాజరు కావడం, ప్రిన్సిపల్ కార్యాలయ గదికి తాళం వేసి ఉందని, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో విచారణ జరిపినప్పుడు, ప్రిన్సిపాల్ ఈ నెల 29వ తేదీ నుండి తన చట్టబద్ధమైన విధులకు హాజరు కాలేదని, ఆసిఫాబాద్‌లో లేరని తెలిసిందని. ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లేందుకు ప్రిన్సిపల్ ఎలాంటి ముందస్తు అనుమతి పొందలేదని తెలిపారు. డిసెంబర్-2025లో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు విద్యా తరగతులు ప్రారంభించలేదని విద్యార్థులు, అధ్యాపకులచే నిర్ధారించ బడిందని, విద్యార్థులు అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉంటు న్నారని, వారికి నాణ్యత లేని ఆహారం అందించబడుతుందని గమనించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులతో శు



భ్రపరిచే పనులు, ప్రిన్సిపాల్ వ్యక్తిగత పనులు, వీధి కుక్కలు, పిల్లులకు ఆహారం పెట్టడం, వాటి పోషణ వంటి అంశాలపై ఒత్తిడి తెస్తున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారని తెలిపారు. విద్యార్థినుల వసతి గృహంలో సి.సి. కెమెరా అమర్చడం జరిగిందని, విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కారణంగా ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని, క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు/క్రిమినల్ అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ప్రిన్సిపల్ బి.వినోద జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని, ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు

# తెలంగాణ వయోవృద్ధుల మంచిర్యాల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమములో వృద్ధులకు బ్లాంకెట్ల పంపిణి

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం హెవెన్ అఫ్ హోప్ తిమ్మాపూర్ బొక్కలగుట్ట అనాధ ఆశ్రమములో వృద్ధులకు చలికాలము దృష్ట్యా 20 మంది వృద్ధులకు బ్లాంకెట్లు పంపిణి చేశారు . ఈ కార్యక్రమములో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కే ఎ ఎస్ రెడ్డి అలాగే హెవెన్ అఫ్ హోప్ పాఠశాల తిమ్మాపూర్ బొక్కలగుట్ట ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి క్యారాలిన్ విగ్, డాక్టర్ రాధాకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కె ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య మాట్లాడుతూ , తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా తరపున అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా అనాధ ఆశ్రమములోని వృద్ధులకు బ్లాంకెట్లు పంపిణి చేయడం తమకు సంతోషంగా ఉన్నదని తెలిపారు .





# జనసేన పార్టీ బెల్లంపల్లి నుంచి తొలి బీ-ఫారం అందుకున్న ఒకే ఒక అభ్యర్థి అశ్విని క్రిష్ణ

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి తొలి బీ-ఫారం అభ్యర్థిగా 18వ వార్డు నుంచి శ్రీమతి అశ్విని కృష్ణ ఎంపికయ్యారు. జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్, మంచిర్యాల జిల్లా నాయకులు తన్నీరు మధుకర్ బెల్లంపల్లిలో శ్రీమతి అశ్విని కృష్ణ కు అధికారికంగా బీ-ఫారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంట్రాక్టర్ బస్తీ 18వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో శ్రీమతి అశ్విని కృష్ణ ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుందని తెలిపారు.ఇందులో పి ఓ సి సభ్యులు సలిగంటి శ్రీనివాస్,మేకల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# మేయర్/ చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు. హైదరాబాద్ నుంఛి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల లతో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, అభ్యంతరాలు, ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం జరుగుతుందని, వెంటనే గుర్తుల కేటాయింపు చేసి బ్యాలెట్ పేపర్లను ముద్రణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మేయర్లు / చైర్మన్ల ఎంపిక ప్రక్రియ లో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఇందులో భాగంగా ఎంపిక చేయబడిన అధికారులకు ఆన్లైన్ ద్వారా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 4 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జశ్వంత్, రాజేంద్రప్రసాద్, మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖఆదేశాల మేరకు కొత్త వాహనాల నమోదు ప్రక్రియ డీలర్ షోరూంలోనే అమలు చేయాలి

**జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్ రామచందర్**

**ఫిబ్రవరి 2, సిర్పూర్(టి)నియోజకవర్గం, ప్రజా జ్యోతి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు 2026జనవరి 24న కొత్త వాహనాలుకొనగోలు ప్రక్రియ డీలర్ షో రూంలలో నే రిజిస్ట్రేషన్ అమలు చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్. రామచందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రములో 2026జనవరి 24నుండి కొత్త వాహనాలు నమోదు ప్రక్రియ డీలర్ షో రూమ్ లలోనే అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్ అన్నారు. ఈ నేపథ్యంలో గతంలో కొనగోలు చేసినప్పటికి రిజిస్ట్రేషన్ కాకుండా తాత్కాలిక (టెంపరరీ )రిజిస్ట్రేషన్ టి.ఆర్ పై ఉన్న పాత వాహనాల యజమానులు తక్షణమే సంబంధిత ఆర్టీఓ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని. పెండింగ్ వాహనాలు రిజిస్ట్రేషన్ విషయంలో నిర్లక్ష్యం వహించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోనే అవకాశం ఉన్నందున వాహన యజమానులు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకో వాలని, కొమరం బీమ్ఆసిఫాబాద్ జిల్లా రవాణా శాఖఅధికారి ఎల్ రామచందర్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థులతో కలిసి ప్రచారానికి నాంది పలికిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** మునిసిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆసిఫాబాద్ పట్టణంలోని జన్నపూర్ శ్రీ కోదండ రామాలయం ఆలయంలో మునిసిపల్ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వినాయక్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మునిసిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు ఇప్ప నాగరాజు, చిలువేరు వెంకన్న,రాపర్తి రవీందర్, చిలుకూరి శైలజా రవి, మాజీ సర్పంచ్ సరస్వతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతలమానెపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో సమన్వయ సమావేశం



**చింతలమానేపల్లి:ఫిబ్రవరి 02,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని రైతు వేదిక లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు చింతలమానెపల్లి మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె సుధాకర్ రెడ్డి, అధ్యక్షతన మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చింతలమానెపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయితీల సర్పంచులు ఉప సర్పంచ్ లు మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొని గ్రామాలలోని పాలకవర్గం,మండల స్థాయిలో పని చేసే అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అనీ కొని యాడరు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం సమన్వయ అధ్యక్షుడు దోంగ్రె సంతోష్, చింతలమానెపల్లి మండలంలోని(19) జీపీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్య దర్శులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక బెల్ట్ షాప్‌లో సుమారు ఐదు వేలు విలువైన 12 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పట్టణంలో ఎవరు మద్యం నిల్వ ఉంచడం లేదా విక్రయించడం చేయరాదని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మద్యం అమ్మితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీధర్ హెచ్చరించారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్ స్పష్టంగా చేయాలని కలెక్టర్ సూచనలు

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై కీలక సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు పాల్గొన్నారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల తహసిల్దార్, బూత్ స్థాయి అధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్ కె. హరిత ప్రత్యేక సమగ్ర సవరణను పొరపాట్లు లేకుండా నిర్వహించాలనుని మరియు ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ స్పష్టంగా చేయాలని అన్నారు. 2002 లో ఓటరు జాబితాలో ఉన్న పేర్లను 2025 జాబితాతో సరిపోల్చి, కుటుంబ సభ్యులు, కూతుళ్లు, కుమారుల వివరాలు కూడా 2025 జాబితాలో ఉంటే సరిచూడాలని సూచించారు. అంతేకాక, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించాలని, బి.ఎల్.ఓ సూపర్ వైజర్లు, తహసిల్దార్లు పర్యవేక్షించాలని కలెక్టర్ హెచ్చరించారు. సమగ్ర సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా కీలకం అని పేర్కొన్నారు.





## సావర్ ఖేడ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

**కెరమేరి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** సావర్ ఖేడ గ్రామ పంచాయతీ సోమవారం పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావుడే తులసి రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని పనులను పరిశీలించారు. ఆయనతో పాటు టీ.ఏ. అరవింద్, ఎఫ్ ఏ,సెండే చంద్రు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావుడే తులసి రామ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామంలో ఉపాధి కల్పనతో పాటు అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూలీలకు పని దినాలు కల్పించి వారి జీవనోపాధి మెరుగుపడేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామ పరిధిలో చేపట్టిన ఈ పనుల ద్వారా నీటి సంరక్షణ, గ్రామ శుభ్రత, రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు ఈ పథకం ద్వారా తమకు నిరంతర ఉపాధి లభిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## చిన్న వాంకిడి విషాదం: కెనాల్‌లో పడి బాలుడు మృతి




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని చిన్న వాంకిడి గ్రామంలో విషాదకరమైన సంఘటన జరిగింది. గ్రామానికి సమీపంలో ఉన్న అడా ప్రాజెక్ట్ కెనాల్‌లో ఒక చిన్న బాలుడు పడిపోయి మృతి చెందాడు. బాలుడు సోనేరావు కుమారుడు, గురునులే కుటుంబానికి చెందినవాడు. స్థానికులు సంఘటన సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాలుడిని బయటకు తీయడానికి ప్రయత్నించినప్పటికీ, అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. ఈ దుర్ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. బాలుడి కుటుంబ సభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు.

# జిల్లాలోని వికలంగులకు ఉపకారణ సదుపాయాల మంజూరు కొరకు గడువు పొగటింపు

**అర్హత కలిగిన దివ్యాంగులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవడానికి ఈనెల 10.02.2026 చివరి అవకాశం**

**డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ ఆడేపు భాస్కర్**



**ఫిబ్రవరి 2, సిర్పూర్(టి)నియోజకవర్గం, ప్రజా జ్యోతి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల,వయవృద్ధుల,ట్రాన్స్ జెండర్ ల సంక్షేమశాఖ తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వికలాంగులకు ఉపకారణ సదుపాయాలు మంజూరు చేపట్టడం జరిగిందని అన్నారు. అర్హత గల దివ్యాంగులు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తుల సమర్పించడానికి గడువు ప్రకటించడం జరిగిందని. ఇట్టి అవకాశాన్ని వికారంగులు సద్వినియోగం చేసుకోవాలని. ఆన్లైన్ చేసుకోవడానికి చివరి తేదీగా ఈనెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ ఆడేపు భాస్కర్ తెలిపారు. దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్లోనే అవకాశం ఉందని అన్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న దివ్యాంగ దరఖాస్తుదారులను ప్రతి ఒక్కరికి ఒక సదుపాయా ఉపకారణము మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందనిఅన్నారు. దివ్యాంగ దరఖాస్తుదారులు అవగాహనతో జాగ్రత్త తీసుకొని తమ దరఖాస్తు లను ఆన్లైన్లోనే నమోదు చేసుకో వాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్న దివ్యాంగుల హెల్ప్ లైన్155326 నెంబర్ పై కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడేపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కేటాయించిన పరికరాల వివరాలు మొబైల్ బిజినెస్, బ్యాటరీ ట్రై సైకిల్, లాప్ టాప్స్, క్రాచెస్, చెవిటి మిషిన్, హైబ్రిడ్ విల్ చైర్స్, కొరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

# ఆసిఫాబాద్ పట్టణంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**ఎన్నికల కోడ్ ను పట్టించుకోని వైన్ షాప్ యజమాన్యుడు**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తు యజతెగా ఏ రులై పారుతున్న మద్యం మునిసిపల్ ఎన్నికల కోడ్ ను పట్టించుకోని మద్యం దుకాణ యజమాన్యం అక్రమ నాసిరకం నకిలీ మద్యం యజచ్చగా వైన్ షాపుల నుండి బెల్ షాపులకు జోరుగా రవాణా కొనసాగింపు వైన్ షాప్ యజమాన్యులు సంబంధిత అనుమతులకు మించి మద్యం విక్రయాలు నిర్వహించడం పట్ల మునిసిపాలిటీ ఎన్నికలు నీతి నిజాయితీగా సాగున అనుమానాలు కలగక మానదు అంటున్న స్థానిక ప్రజలు సంబంధిత ఎన్నికల అధికారులు ఏ ఒక్క ఆసిఫాబాద్ పట్టణంలో గల వైన్ షాపుల నుండి బెల్ షాపులకు మద్యం తరలించకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు అక్రమ మద్యాన్ని నియంత్రించడంలో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తారా లేక నిబంధనాలనుల్లంగించిన వైన్ షాపుపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి

## సర్పంచ్ గారిని శాలువాతో సన్మానించిన ఈజీఎస్ అధికారులు

**కెరమెరి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** ఈజీఎస్ అధికారులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారిని శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం, ఈజీఎస్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ కూలీ పనులపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు ఐఖ్య నాయక్, అరవింద్, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న పాల్గొన్నారు.






## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు జిల్లాలోని అర్హులైన

**ఫిబ్రవరి 2, సిర్పూర్(టి) కాన్స్టెన్సీ ప్రజా జ్యోతి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అశోక్ మాదిరే ప్రకటనలు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర షెడ్యూల్ కులంలో అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఈనెల 1వ తేదీ నుండి వచ్చేనెల 31.03.2026 తేదీ వరకు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అశోక్ మాదిరే ప్రకటనలో తెలిపారు.

## ఆదివాసీ భవనం ఫెన్సింగ్ గార్డ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ఆనంద్ రావు గారికీ వినతి..

**కెరమెరి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** కెరమెరి: మండల కేంద్రంలోని కుమురం భీం ఆదివాసీ భవనములో ఫెన్సింగ్ గార్డ్ ఏర్పాటు చేయాలని రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు పెందోర్ మోతిరాం, మెట్టపిప్రి సర్పంచ్ కొద్దు, నాయకులు ఆత్రం రాము, కుర్సెంగ దందు, కుద్మేత జలీమ్ షా, ఆత్రం చందన్ షా, కుద్మేత సోము, గంగారాం, జంగు తదితరులుపాల్గొన్నారు



## సుర్దాపూర్ గ్రామంలో వాలీబాల్ కిట్ విరాళం సర్పంచ్ కుర్సెంగా రాధబాయ్ నేతృత్వం

**కెరమెరి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలోని సుర్దాపూర్ గ్రామంలో వాలీబాల్ కిట్ ను గ్రామ సర్పంచ్ కుర్సెంగా రాధ బాయి మరియు ఉపసర్పంచ్ సాగర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తరణ్ గౌడ్, గ్రామస్తులు దందు, సాగర్, జగన్, నాగేష్, అదే అర్జున్, దత్తు, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరిగేవని, యువతను క్రీడలపై మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## సందీప్ నగర్ 11వ వార్డు అభివృద్ధికి ఎండి ముబీన్ ముందడుగు



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు, సందీప్ నగర్ అభివృద్ధి కోసం ఎండి ముబీన్ కృషి ప్రారంభించారు. స్థానిక ప్రజల ఆశీర్వాదాలతో పోటీ చేస్తున్న ఆయన, వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధిని తన ప్రధాన లక్ష్యంగా నిలిపారు. ఎండి ముబీన్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చి వెళ్లినప్పటికీ, సందీప్ నగర్ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు లేదని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, చిన్న వర్షం పడితే మురుగు నీరు రోడ్లపైకి వచ్చి ఇళ్లలోకి చేరే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల దుర్వాసన, దోమలు, అంటువ్యాధులు పెరుగుతున్నాయని, ఇది ఆరోగ్యానికి, పిల్లల భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారిందని ముబీన్ పేర్కొన్నారు. రోడ్ల పరిస్థితిని కూడా అతిగా దయనీయంగా వర్ణిస్తూ, గుంతలతో నిండిన రోడ్లపై నడవడం కష్టమని, వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఎండి ముబీన్ మాట్లాడుతూ, ఈ సమస్యలను పరిష్కరించి, సందీప్ నగర్‌ను ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.

## కుటికెల వెంకటస్వామి చొరవతో నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

**కెరమెరి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద మహిళ బొమ్మెన శిరీషకు సామాజిక బాధ్యతగా ఆర్థిక సాయం అందించబడింది. కెరమెరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన శిరీష గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడం వల్ల వైద్య ఖర్చులు భరించలేక ఆమె తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాపక్షం విలేకరి కుటికెల వెంకటస్వామి సామాజిక బాధ్యతగా స్పందించారు. శిరీష పరిస్థితిని వివరించి దాతల సహకారం కోసం విజ్ఞప్తి చేసిన వెంటనే పలువురు ఉదార హృదయాలు ముందుకు వచ్చారు. అందరి సహకారంతో సేకరించిన రూ.25,000 నగదును వెంకటస్వామి సోమవారం బాధితురాలికి అందజేశారు. వెంకటస్వామి మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడంలో తృప్తి వేరే, చిన్న ప్రయత్నం అయినా సహాయం చేయడం అవసరం" అని చెప్పారు.

# ముజ్గి మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే







**నిర్మల్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** నిర్మల్ రూరల్ మండలంలోని ముజ్గి మల్లన్న జాతర సందర్భంగా మల్లన్న ఆలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, అశ్వత్థామ, రాజేశ్వర్, ముత్యం, శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

**కడెం,ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్) పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతి పాదనను వ్యతిరేకిస్తూ ఉడుం పూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. సర్పంచ్ జొన్నల చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభ లో పథకం పేరు నుండి 'మహా త్మా గాంధీ' పేరును తొలగించి, ' విబిజి రాంజీగా మార్చడాన్ని సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామీణ పేదల జీవనా ధారమైన ఈ చట్టాన్ని పాత పేరుతోనే కొనసాగించాలని డి మాండ్ చేస్తూ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పం చాయతీ కార్యదర్శి సంతకాల తో కూడిన తీర్మాన పత్రాన్ని ఆ మోదించారు. ఈ తీర్మానాన్ని తదుపరి చర్యల కోసం ఉన్న తాధికారులకు పంప నున్నట్లు సర్పంచ్ జొన్నల చంద్రశేఖర్ తెలిపారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ ఆర్థిక ప్రోత్సకాల ప్రకటన

**నేరడిగొండ ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి):** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధిస్తే రూ. 5 లక్షలు, రెండవ ర్యాంక్ సాధించిన వారికి రూ. 3 లక్షలు, ప్రతీ జిల్లా టాపర్ కు రూ. 2 లక్షలు, ప్రతీ నియోజకవర్గ టాపర్ కు రూ. 1 లక్ష, మండల టాపర్ కు రూ. 10 వేల నగదు బహుమతి కొరకు విద్యార్థులు పోటీ పడి చదవాలని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ సీసీ యూనిట్ మంజూరు

**మండల వాసులు, విద్యార్థులు, యువకులు ఆనందం**

**సారంగాపూర్, ఫిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ సిసి యూనిట్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్ తెలిపారు.ఎన్ సిసి యూనిట్ మంజూరవడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,దేశభక్తి మరింతగా పెంపొందుతాయని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నప్పటికీ, వాటిలో సారంగపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంజూరవడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు.మంజూరైన వాటిలో ఇది రెండో కళాశాలగా నిలిచిందని అన్నారు. ాామొదటిగా హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ సీసీ యూనిట్ మంజూరు కాగా, ఆ తరువాత సారంగపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ సీసీ యూనిట్ మంజూరైనట్లు ఆయన తెలిపారు.





## కౌన్సిలర్లకు అధికారికంగా కాంగ్రెస్ పార్టీ బీఫాంల అందజేసి గెలిచి సత్తా చాటాలలి హితవ్

**ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ 12 మంది కౌన్సిలర్లకు సోమవారం స్థానిక శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జుపటేల్ అధికారికంగా బి ఫామ్లను అందజేశారు ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని హితవు పలికారు పట్టణానికి అభివృద్ధి చేసిన పనుల తో పాటు ప్రజలకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారాన్ని గడపగడపన చేసి గెలుపు కోసం పార్టీ అభ్యర్థులంతా కృషిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆదేశించారు ఖానాపూర్ 12 వార్డులలో ఆరుగురు మహిళా అభ్యర్థులతో పాటు ఆరుగురు పురుష అభ్యర్థులకు రిజర్వేషన్ల పరంగా ఒకటో వార్డు గౌరె తిరుమల రెండవ ద్యావతి రాజేశ్వర్ మూడవ జన్నారం విజయలక్ష్మి నాలుగో వార్డ్ కస్తూరి మహేందర్ ఐదో వార్డ్ నేత పవిత్ర ఆరో వార్డుఆఫ్రిన్ బేగం ఏడవ వార్డు నిమ్మల రమేష్ 8వ వార్డు అస్మత్ 9వ వాడు చింతపండు లక్ష్మి పదో వాడు తొంటి రాధా 11వ వార్డు చిన్నం సత్యం 12వ వార్డు లవ్డియా లాలు నాయక్ తదితరులకు ఎన్నికల నామినేషన్ కేంద్రం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు అందజేశారు

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణల వేగం పెంచాలి



**సారంగాపూర్, ఫిబ్రవరి 02,ప్రజా జ్యోతి:** మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను ప్రత్యేక అధికారి బాలిక్ హైమాద్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లును అన్నింటినీ పర్యవేక్షించి ఇల్లు నిర్మాణదారులతో మాట్లాడి, నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని సూచనలు ఇచ్చారు.ఆయన వెంట గ్రామ సర్పంచ్ బల్గూరి అజయ్,ఎంపీడీవో లక్ష్మీకాంత్,హౌసింగ్ ఏఇ నాగార్జున,ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్,- ఎమ్మెల్యే

**నేరడిగొండ ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 20 లక్షలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్ వాడి మరియు పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం తోనే రైతులకు అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందు లకు స్వస్తి పలికి, ప్రకృతి వ్యవ సాయం వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు ని చ్చారు. సోమవారం జిల్లా కేం ద్రంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ వి ద్యాలయం, వ్యవసాయ, ఉ ద్యాన శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'ప్రకృతి వ్యవ సాయంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని' ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 20 క్లస్టర్లలోని 2,500 మంది రైతులకు ప్రకృతి వ్యవసా యం పై అవగాహన కల్పించడ మే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమ ని తెలిపారు. ప్రకృతి వ్యవసా యం చేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా, పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరుగు తుందని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి న ప్పుడు కూడా రసాయన వ్యవ సాయం కంటే ప్రకృతి వ్యవసా యం ద్వారా పండించిన పంట లే తట్టుకొని నిలబడతాయని ఆయన ఉదాహరణలతో వివ రించారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం నుం డి ఎకరాకు ఏడాదికి 4,000 రూపాయల చొప్పున ప్రోత్సా హకం అందుతుందని, అలాగే మహిళా సంఘాల ద్వారా బ యో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు లక్ష రూపాయల



ఆ ర్థిక సాయం అందిస్తున్నట్లు వి వరించారు. ఐదు రోజుల పా టు జరిగే ఈ శిక్షణలో క్లాసుల తో పాటు క్షేత్రస్థాయి సందర్శన లు కూడా ఉంటాయని, శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు గ్రా మాల్లోని రైతులకు మార్గ నిర్దే శం చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ బ్రోచర్ ను క లెక్టర్ ఆవిష్కరించారు. అంత కుముందు కళాశాల ప్రాంగణం లో పండిస్తున్న ఉద్యాన పంట ల సాగును కలెక్టర్ పరిశీలించ గా, సాగు వివరాలు, స్ప్రింక్లర్ ల పనీ తీరును ఉద్యానవన పంటల శాస్త్రవేత్త మల్లేష్ ఆ యనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య శాఖ అధికారి శ్రీధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీం దర్ రాథోడ్, జిల్లా పశు వైద్య శాల అధికారి రామారావు, ఆ త్మ పిడి రామ్ కిషన్, ఏవో శివ కుమార్, వ్యవసాయ శాస్త్రవే త్తలు శ్రీధర్, రఘువీర్, వైస్ ప్రి న్సిపాల్ ప్రభావతి, రైతులు, ఇతర అధికారులు, విద్యార్థు లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసి కొల్లాసానికి దోహద పడతాయి

**సిరికొండ, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** క్రీడలు మానసి కొల్లాసానికి దో హద పడతాయి అని, ప్రతి ఒ క్కరు ప్రతి రోజూ కొంత సమ యం క్రీడలకు కేటాయించి క్రీడ లు ఆడాలని సిరికొండ సర్పం చ్ బొడ్డు దత్తాత్రి అన్నారు. సిరి కొండ లో సిఎం కప్ క్రీడా పోటీ లు సోమవారం ముగిసాయి. ఈ క్రీడల సందర్భం గా జరిగిన కబడ్డీ పోటీల్లో కొండాపూర్ గ్రా మ పంచాయతీ విన్నర్ (మొద టి స్థానంలో) నిలువుగా వాయి పేట్ గ్రామ పంచాయతీ రన్నర్ గా (రెండవ స్థానంలో) నిలిచిం ది. ఈ సందర్భంగా ఆ జట్ల కు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ స ర్పంచ్ బొడ్డు ద త్తాత్రి, ఉప స ర్పంచ్ తోకలరాజు, వివిధ గ్రా మ పంచాయతీ ల సర్పంచ్ లు, మండల తహసీల్దార్ తు కారం, ఎంపీడీఓ రియాజ్, ఎం పీవో సంతోష్, మండల విద్యా అధికారి సునీల్, అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీ లు మం డల నాయకులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యతను కేటాయించి సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ సంబంధిత పోలీస్ అధి కారులను ఆదేశించారు. సో మవారం పోలీసు ముఖ్య కా ర్యాలయం లో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ సమక్షం లో ప్రజా ఫిర్యాదుల రోజు ని ర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివ చ్చి తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి విన్న వించుకున్నా రు. ప్రజా సమస్యలను విన్న జి ల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి, వెంట నే పరిష్కరించాలని సూచించా రు. ప్రజా సమస్యలను నిర్ల క్ష్యం చేయవద్దని, త్వరితగతిని పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం మరింత పెంపొందించ బడు తుందని తెలిపారు. సోమ వారం 34 ఫిర్యాదులను స్వీక రించి వెంటనే వాటిని పరిష్క రించాలని ఆదేశించారు. వ చ్చిన ఫిర్యాదులలో భార్య భర్త ల సమస్యలు, కుటుంబ తగా దాలు, భూ సమస్యలు, కౌన్సి లింగ్ లు ఉన్నాయి. జిల్లా వ్యా ప్తంగా ఎలాంటి అసాంఘిక కా ర్యకలాపాలపై సమాచారం



ఉ న్నా, సమస్యలు ఉన్నా 8712 659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందజే యవచ్చని, సమాచారం అం దించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచ బడతాయని తె లిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారిని జైస్వాల్ కవి త, సిబ్బంది వామన్, తదితరు లు పాల్గొన్నారు.




## మీడియా సెంటర్‌ను పరిశీలించిన పరిశీలకులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో సోమవారం డిపిఆర్ఓ కా ర్యాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సెంటర్ ను ఎన్నికల పరిశీలకుడు హనుమంత్ నా యక్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా పలు సూచనలు చేశా రు. ఎన్నికల సాధారణ పరిశీల కుడు హనుమంతు నాయక్ తో పాటు డి పిఆర్ఓ విష్ణువర్ధ న్, ఇడి ఎం బండి రవి లు కూ డా పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రాజర్షి షా అన్నారు. పట్టణ స్థా నిక సంస్థల సాధారణ ఎన్ని క లు - 2026ను పురస్కరించు కుని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి ప్రిసైడింగ్, సహా య ప్రిసైడింగ్ అధికారులకు ఆయన శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రి సైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అ ధికారుల పాత్ర అత్యంత కీలక మని, పోలింగ్ రోజున కేంద్రాల్లో ఎటువంటి పొరపాట్లు జరగ కుండా, ప్రశాంత వాతావరణం లో పారదర్శకంగా ఎన్నికలు ని ర్వహించడమే లక్ష్యంగా విధు లు నిర్వహించాలన్నారు. ఎన్ని కల నియమావళి, బ్యాలెట్ బా క్సుల వినియోగం, పోలింగ్ స మయాల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులు పూర్తి అవగాహన ఉండాలన్నారు. మున్సిపల్ ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన బాధ్య తలను, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమ లు చేస్తూ ఎన్నికల సంఘంమా ర్గదర్శకాల ప్రకారం విధులు ని ర్వహించాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల విధు ల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓ టు హక్కును వినియోగించు కోవడానికి ఫామ్-12 నింపి అందజేయాలని, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు (ఆర్ ఓ లు) పంపించి, పోస్టల్ బ్యా లెట్ ద్వారా ఓటు వేసేలా చర్య లు తీసుకుంటామని తెలిపా రు. గ్రామ పంచాయతీ ఎన్నిక లతో పోలిస్తే మున్సిపల్ ఎన్ని కలు రాజకీయ పార్టీల ప్రాతి ప దికన జరుగుతాయని, కాబట్టి అధికారులు మరింత అప్రమ త్తంగా ఉండాలని ఆదేశించా రు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 100% వెబ్ కాస్టింగ్ ఉంటుం దని, దీని ద్వారా పోలింగ్ సర ళిని నిరంతరం పర్యవేక్షిస్తామ ని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను తప్పని సరిగా పోలింగ్ కేంద్రం వెలు పల ప్రదర్శించాలని, పోలింగ్ ఏజెంట్ల సంతకాలను సేకరిం చాలని సూచించారు. అలాగే, మధ్యాహ్నం 2 గంటల తర్వా త ఎవరినీ విధుల నుండి రిలీ వ్ చేయవద్దని స్పష్టం చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు పో లింగ్ కేంద్రాల వద్ద అవసరమై న సౌకర్యాలు కల్పించాలని అ న్నారు. అధికారులు పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా వ్యవ హరించి ఎన్నికలను శాంతి యుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మం లో ఎన్నికల సాధారణ పరిశీల కులు హనుమంత్ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిష నర్ రాజు, నోడల్ అధికారులు మనోహర్, ఫణిందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అ ధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎక్స్ అఫీ షియో సభ్యుల ఎం పిక కు నోటీసులు జారీ చేయాలి



రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిష నర్ రాణి కుముదిని



**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం జిల్లా క లెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీ డియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్ర ధాన ఎన్నికల కమిషనర్ మా ట్లాడుతూ, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిర్వహణపై అధికారు లకు కీలక దిశానిర్దేశం చేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుల ము న్సిపాలిటీ ఎంపిక కోసం తక్ష ణమే నోటీసులు జారీ చేసి, వా రి నుంచి అప్షన్లను స్వీకరించా లని ఆదేశించారు. పరోక్ష పద్ధ తిలో జరిగే ఈ ఎన్నికల్లో పార్ల మెంట్ సభ్యులు, శాసన సభ్యు లు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ స భ్యులు ఎక్స్ అఫిషియో హో దాలో ఏదో ఒక మున్సిపాలిటీ ని ఎంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ చ ట్టం సెక్షన్ 5, 20 ప్రకారం ప్రజా ప్రతినిధులు ఎన్నికైన 30 రోజు ల్లోపు తమ అప్షన్ను తెలియ జేయాలని, ఒకవేళ ఇప్పటి వ రకు ఆ సమాచారం ఇవ్వని పక్షంలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన 30 రోజుల్లోపు సం బంధిత మున్సిపల్ కమిషన ర్‌కు అప్షన్ ఇవ్వాల్సి ఉంటుం దని తెలిపారు. ఈ ప్రక్రియ కో సం ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీల మధ్య ప్రజా ప్రతినిధు లకు నోటీసులు జారీ చేసి, వా రి ప్రాతినిధ్యాన్ని ఖరారు చే యాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, సాధార ణ ఎన్నికల పరిశీలకులు డి. హనుమంత్ నాయక్, అదన పు కలెక్టర్లు శ్యామల దేవి, రాజే శ్వర్ ఆర్డీఓ స్రవంతి, మున్సిప ల్ కమిషనర్ రాజు, శిక్షణ కలె క్టర్ సలోని చబ్రా, ఇతర అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.



## దశల వారీగా అన్ని గ్రామాల అభివృద్ధి

**గుడి హత్నూర్, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** బోథ్ అసెంబ్లీ నియోజక వర్గం లో ఉన్న అన్ని గ్రామాలను దశ లవారీగా అభివృద్ధి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గుడిహత్నూర్ మం డలంలోని మచ్చాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 1 కోటి 7.5 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజా చేశా రు. ఈ అభివృద్ధి కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ హాజర యి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మచ్చాపూర్ రోడ్ డ్యామ్ నిర్మాణానికి రూ. 30 లక్షలు,గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, కొ ద్దిగుడా పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్ష లు, డి ఎన్ టి పాఠశాల కాం పౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు,దంపూర్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, దంపూర్ ఘా ట్ కటింగ్, సీసీ రోడ్డు నిర్మాణా నికి రూ. 7.50 లక్షలు, వివో భ వన నిర్మాణానికి రూ. 10 లక్ష లతో నిర్మాణాలకు భూమి పూ జ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ విడతల వారిగా గ్రామా లను అభివృద్ధి చేస్తానని అ న్నారు. గ్రామస్తులు కలిసి కట్టు గా గ్రామాలు అభివృద్ధి చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతాప్ రాథోడ్, ఉప సర్పంచ్ బాలేరావ్ లతో పాటు మండల నాయకులు, కార్యకర్త లు, వార్డు మెంబర్లు, గ్రామస్తు లు, నాయకులు పాల్గొన్నారు.

## ముజిగ మల్లన్న జాతరలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బెల్లంతో ఎమ్మెల్యే తులా భా రం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** రూల్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ముజిగ మల్లన్న జాతరకు బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హా జరయి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా సాంప్ర దాయంగా బెల్లంతో తుల భా రం చేశారు. జాతరకు వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో అ భిమానులు ఫోటోలు దిగారు. వీరి వెంట నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, యువ నాయకులు అనిల్ యాదవ్, తిరుమల్ గౌడ్, గాడ్గే సుభాష్, రాహుల్ ముండే, లతో పాటు నిర్మల్, బోథ్ ని యోజకవర్గ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో నింది తునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** ఒక హత్యాయత్నం కేసులో నిందితునికి మూడు సంవత్స రాల జైలు శిక్షతో పాటు రూ 7 వేలు ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.ప్రభాక ర్ రావు తీర్పువెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాంసి మండలం చిన్న హస్నా పూర్ గ్రామానికి చెందిన మక్క ల దినేష్ (22) s/o నీలయ్య, కార్ డ్రైవర్ అనే నిందితుడి కి ఈ శిక్ష పడింది.కోర్టు లైసెన్ అ ధికారి ఎం గంగా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, తాంసీ మం డలం చిన్న హస్నాపూర్ గ్రా మానికి చెందిన ఫిర్యాదు దా రుడు సంగం స్వామి s/o మల్ల య్య తాంసీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గత 17. 09.2024 రాత్రి 10 గంటలకు గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్, నృత్యం చేస్తుండం గా రుద్రాక్ష సాయి అనే వ్యక్తిని నిందితుడు మక్కాల దినేష్ అనే వ్యక్తి కొట్టినాడు, అంతలో ఫిర్యాదుదారుడైన సంగం స్వా మి వచ్చి అల్లర్లు ఎందుకు చే స్తున్నావ్ అని అడగగా,నువ్వు ఎవ్వడివిరా అని అతనికి కొట్టి నాడు, తిరిగి ఉదయం సమ యంలో మహారాష్ట్ర నుండి న లుగురిని వెంట తెచ్చుకొని క త్తులతో సంగం స్వామి ఇంటి పై దాడి చేసినారు. ఈ విష యంపై అప్పటి ఎస్సై బి. శివ రాం క్రైమ్ నెంబర్ 59/24 తో సెక్షన్ 294(ఎ), 115 (2), 33 1(6), 109 తో/ష 190 బిఎన్ ఎస్, సెక్షన్ 5(1)(ఖ) ఇండియ న్ ఆర్మ్స్ యాక్ట్, తో కేసు న మోదు చేసి, విచారణ జరిపి కోర్టు లో చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికా రి జి ఆశన్న 15 మంది సాక్షుల ను కోర్టులో హాజరుపరచగా, పి పి రహీం కేసును వాదించగా సోమ వారం జిల్లా ప్రధాన న్యా యమూర్తి కే ప్రభాకర్ రావు నిందితునికి మూడు సంవత్స రాల జైలు శిక్ష 7 వేలు రూ పా యల జరిమానా విధించడం జ రిగిందని, ఎ2.ఎ3.ఎ4 ల పై కేసు రుజువు కాలేదు అని కో ర్టు లైసన్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపారు.ఈ విషయంపై కోర్టు లో నిందితులకు శిక్ష పడ టంలో కీలకపాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్ర త్యేకంగా అభినందించారు.

# ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొం దిన వ్యక్తి డాక్టర్ బిఆర్. అంబే ద్కర్

డెన్మార్క్ దేశస్థులు లూయిస్

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం లోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొం దిన మహా నేత అని డెన్మార్క్ దేశస్థుడు లూయిస్ కొనియా డారు. ఆదిలాబాద్ జిల్లా వచ్చి న లూయిస్ ఇంద్రవెల్లి మండ ల కేంద్రంలో నీ బి ఆర్.అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లూయిస్ మా ట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో పర్యటించి భారత రా జ్యాంగం రచించారని అన్నా రు. భారతీయ పౌరుల హక్కు ల కోసం, విద్యా-వైద్యం దేశం సమాన హక్కుల కోసం ఎన్నో చట్టాలు రచించిన వ్యక్తి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సొన్ కాంబ్లె జితేంద ర్, సామజిక కార్యకర్త మీర్జా యాకుబ్ బే గ్, అంబేద్కర్ అ సోసియేషన్ సభ్యులు లాహు దాస్, ఉత్తమ్, మారుతి, భీమ్ ఆర్మీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరు కలిసి లూయిస్ నీ ఘనంగా శాలు వాలతో సన్మానించారు. జై బీ మ్. జై బీమ్. జై బీమ్ అంటూ నినాదాలు చేశారు.



# మైనారిటీ యువతకు ఉపాధి శిక్షణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి)ద:** నిరుద్యోగ మైనారిటీ యువత కు స్వయం ఉపాధి కల్పించే ఉ ద్దేశంతో జిల్లా యంత్రాంగం ఆ ధ్వర్యంలో మూడు నెలల ఉచి త నైపుణ్య శిక్షణా కార్యక్రమా లు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపా రు. సోమవారం జిల్లా కేంద్రం హమీద్‌పురాలోని ఉర్దూ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టిజిఎం ఎఫ్ సి ) ఆధ్వర్యంలోటైలరింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ వంటి కోర్సుల్లో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రస్తుత కాలంలో మారు తున్న సాంకేతికతకు అనుగుణంగా యువత తమ నైపు ణ్యాలను మెరుగు పరుచు కో వాలని సూచించారు. ప్రత్యేకం గా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న అ వకాశాలను దృష్టిలో ఉంచుకు ని 'జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవల పర్' కోర్సును ప్రవేశపెట్టామని, దీని ద్వారా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపా రు. అదేవిధంగా మహిళల కో సం స్వయం ఉపాధిని ఇచ్చే 'టై లరింగ్' శిక్షణ కూడా ఎంతో ఉ పయోగకరంగా ఉంటుందని, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు క్రమం తప్పకుండా తరగతుల కు హాజరై, ప్రాక్టికల్ అంశాలపై దృష్టి సారించాలని కోరారు. శి క్షణ పూర్తి చేసుకున్న వారికి స ర్టిఫికెట్లతో పాటు ఉపాధి మేళా ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మైనారిటీ సంక్షేమ శా ఖ అధికారి కలిమ్, ఫాకల్టీ లు, శిక్షణార్థులు, అధికారులు, సి బ్బంది, పాల్గొన్నా రు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో సీఎం కప్2026 క్రీడా పోటీలు

**ఎంపీడీవో రమాకాంత్ వెల్లడి**

**ఖానాపూర్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించబడే సీఎం కప్ క్రీడా పోటీలు రెండు రోజుల నిర్వహించడం జరుగుతుందని ఖానాపూర్ మండల పరిషత్ అధికారి క్రీడా కన్వీనర్ బి రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు 5 ఫిబ్రవరి 2026 6 ఫిబ్రవరి తేదీలలో రెండు రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించబడతాయని అన్నారు నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, చెస్ బాడ్మింటన్, ఖో ఖో, ఫుట్బాల్, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు ఈ పోటీలు మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడెం లో జరగనున్నాయని తెలిపారుఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పెంబీ,దస్తూరబాద్, ఖానాపూర్ రూరల్, కడెం ఖానాపూర్ అర్బన్ మున్సిపాలిటీ మండలాల నుంచి ఎంపికైనక్రీడాకారులునియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సీఎం కప్ పోటీలకు తప్పనిసరిగా హాజరై తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి పోటీలను విజయవంతం చేయాలనిఎంపీడీఓ కోరారు క్రీడాకారులు నిర్ణీత సమయంలో హాజరై, నియమ నిబంధనలు పాటిస్తూ



పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఐడి ఆధార్, బోనఫైడ్ పత్రాలు తమ వెంట తీసుకుని ఉదయం 9.30 గంటలకు జెడ్ పి హెచ్ ఎస్ కడెం హైస్కూల్లో క్రీడాకారులు నమోదు చేసుకోవాలని రమాకాంత్ కోరారు

# ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు అరెస్ట్

పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నా రు. మోసపోయిన బాధితుల వివరాలు (స్థలం మొత్తం) ద్వారకనాథ్ బోయినపల్లి : రూ.2,50,000 లు,శశికాంత్ మేడ్చల్ : రూ.4,60,000 లు, ప్రవీణ్ కల్వకుర్తి రూ.4,00,0 00, శివ వరంగల్ రూ.4,00, 000 లు, వంశీ గౌడ్ నరసంపే ట్ రూ.2,00,000, గౌతమ్ ఆ దోని : రూ.4,00,000,హరికృష్ణ నేరేడిమేట్ : రూ.3,00,000, రఘురాం మహబూబ్‌నగర్ రూ.4,00,000, శ్రీను ఘటకేశ్వ ర్ రూ.4,00,000,వెంకటేష్ కూ శాయిగూడ రూ.4,00,000, ప వన్ హిందూపురం (ఏపీ) రూ. 2,00,000,పుష్పాంజలి చెన్నై : రూ.2,00,000 గోపీచం ద్ రెడ్డి కూకట్పల్లి రూ. 19, 00,000 లు, మోసం చేసిన డ బ్బు మొత్తం వివిధ ప్రాంతాల కు చెందిన బాధితుల నుంచి సుమారు రూ.40 లక్షలకు పై గా డబ్బులు మోసం చేసినట్లు పోలీసులు




నిర్ధారించారు. నిం దితుడిని రిమాండ్ నిమిత్తం కో ర్ట్ లో హాజరు పరచడం జరుగు తుందని టూ టౌన్ సీఐ కె. నా గరాజు తెలిపారు. కేసు దర్యా ప్తు కొనసాగు తోందని, ఇలాం టి ఫ్రాంచైజీలాజిస్టిక్స్ మోసా ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించా రు. ఈ కార్యక్రమం లో ఎస్సై వి ష్ణు ప్రకాష్, సిబ్బంది కోటేశ్వర రావు, నరేందర్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కి 12వార్డ్ బిఆర్ఎస్ నాయకుల భారీ చేరికలు

**ఖానాపూర్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోనీ సుభాష్ నగర్ కాలనీ చెందిన బిఆర్ఎస్ 12వ వార్డు ముఖ్య సీనియర్ నాయకులు, సలీం ఖాన్, అబ్దుల్ కలీం, హకీమ్ ఖాన్, షేక్ మోహీన్, అజీమ్ ఖాన్, అష్రఫ్ ఖాన్, సుమైర్ ఖాన్, సైఫ్ ఖాన్, అబ్దుల్ నవీద్,గారు ,ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి లావుడ్య నాయక్ ను గెలిపించాలని ఎమ్మెల్యే బుద్ధి పటేల్ కోరారు ఈ కార్యక్రమంలో లాలూ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్,సీనియర్ నాయకులు యూసఫ్ ఖాన్,శేషాద్రి, నాయకులు ,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# ఏలేటి అశ్విన్ రెడ్డి ని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**నేరడిగొండ ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి):** ఈ రోజు నేరడిగొండ లోని అదిలాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ పి సి సి జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత ,మాజీ డి సి సి అధ్యక్షులు సాజిద్ ఖాన్ ,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి రాబోవు మున్సిపల్ ఎన్నికల కార్యాచరణ మరియు గెలుపు ప్రణాళికల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్ ,సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ,సాగర్ రెడ్డి గ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మార్గమధ్యలో పాస్పోర్ట్ కో ల్పోయిన యువకుడు

**కడెం, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ గ్రా మానికి చెందిన పందిరి సుధన్ తన పాస్పోర్ట్ ను బస్ లో ప్ర యాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత జనవరి 25 న పందిరి సుధన్ తన పని నిమి త్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి కడెం నుండి ఖానాపూర్ కు బస్ లో వెళుతున్న సమ యంలో మార్గమధ్యలో తన 4114715 నెంబర్ గల ఒరి జినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగిందని తెలిపాడు. పాస్పో ర్ట్ కోల్పోయిన అనంతరం ఆ నాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదని అన్నాడు. సోషల్ మీడియా తదితర వా టిలో ప్రసారం చేసిన కూడా కో ల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదని ఎవరికైనా దొరికినట్లైతే తనకు అందజేయాలని, వారికి తగిన పారితోషికం కూడా ఇ స్తానని ప్రాదేయపడ్డాడు. పా స్పోర్ట్ అధికారులు స్పందించి మళ్లీ తనకు కొత్త పాస్పోర్ట్ ఇ ప్పించాలని పందిరి సుధన్ అ ధికారులను కోరాడు.